1st Year
Happy Work Anniversary.

షణ్ముఖ
SHANMUKHAVELUGU
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

RNI : APTEL / 2023 / 89152

Good for Health
Best for Readers
THE POWER OF RK PEN

సంపుటి : 3 సంచిక : 104 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ ఆదివారం 19 ఏప్రిల్ 2026 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు,నెల్లూరు

VOLUME : 03 ISSUE : 104 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE,NELLORE Sunday 19 April 2026 PAGES : 8 PRICE : 3/-

## దత్తపుత్రుడు జగన్ గారి తెర తొలగింది: షర్మిల

### లోక్ సభలో వీగిపోయిన రాజ్యాంగ సవరణ బిల్లు



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఏప్రిల్ 18)

వైసీపీ అధ్యక్షుడు జగన్ పై ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. బీజేపీతో జగన్ అక్రమ పొత్తు బట్టబయలైందని, విపక్షం ముసుగులో ఉన్నది ఆర్ఎస్ఎస్ పక్షమేనని తేలిపోయిందని ఆమె ధ్వజమెత్తారు. "దత్తపుత్రుడు జగన్ గారి తెర తొలగింది" అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. రాజ్యాంగ పరిరక్షణ కంటే బీజేపీ భజనే జగన్‌కు ముఖ్యమా అని ఆమె ప్రశ్నించారు. పార్లమెంటులో ప్రవేశపెట్టిన అక్రమ డీలిమిటేషన్ బిల్లుకు మద్దతు పలికినందుకు జగన్ సిగ్గుపడాలని అన్నారు.

తన ఐదేళ్ల పాలనలో చేసిన అవినీతి, కేసుల నుంచి రక్షణ పొందేందుకే జగన్ బీజేపీకి బానిసగా మారారని షర్మిల తీవ్ర ఆరోపణలు చేశారు. ▶మిగతా 2లో

## దక్షిణ భారత్, చిన్న రాష్ట్రాలకు విపక్షాలు అన్యాయం చేశాయి: లోకేశ్



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఏప్రిల్ 18)

పునర్విభజన, రాజ్యాంగ సవరణ బిల్లులను అడ్డుకున్న ప్రతిపక్ష పార్టీలు.. దక్షిణ భారతదేశం, ఈశాన్య రాష్ట్రాలు, చిన్న రాష్ట్రాలకు అన్యాయం చేశాయని మంత్రి నారా లోకేశ్ ఆరోపించారు. ఇప్పటివరకు ఆర్టికల్ 81 ప్రకారం రాష్ట్రాల మధ్య స్థానాల పంపిణీ ఫ్రీజ్‌లో ఉండేదని వ్యాఖ్యానించారు. ఈ బిల్లులు లేకపోతే, 2026 జనగణన తర్వాత జనాభా ఆధారంగా మాత్రమే స్థానాలు నిర్ణయిస్తారన్న లోకేశ్.. దీంతో మంచి పనితీరు చూపిన రాష్ట్రాలు నష్టపోతాయన్నారు. ఇది ఫెడరల్ సమతుల్యతపై నేరుగా దాడి చేసినట్లేనన్నారు. ఈ నష్టం ప్రతిపక్ష పార్టీల వల్ల జరిగిందని లోకేశ్ విమర్శించారు.



# ఆడపడుచుల ఆత్మాభిమానాన్ని దెబ్బతీశారు

### ఇండియా కూటమిపై సీఎం చంద్రబాబు ధ్వజం
### మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకోవడాన్ని నిరసిస్తూ భాగస్వామ్య పక్షాలతో ర్యాలీ
### నిడదవోలు నుంచే దేశవ్యాప్త ఉద్యమానికి శ్రీకారమని వెల్లడి

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఏప్రిల్ 18)

మహిళా రిజర్వేషన్ల బిల్లును కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు (ఇండియా కూటమి) అడ్డుకుని మహిళల ఆత్మాభిమానాన్ని దెబ్బతీశాయని.. దేశచరిత్రలో ఇదో చీకటి రోజని సీఎం చంద్రబాబు ధ్వజమెత్తారు. మహిళలకు 33% రిజర్వేషన్ల అంశం త్వరలోనే అమలవుతుందని ఆశిస్తే ప్రతిపక్షాలు తీరని ద్రోహం చేశాయని మండిపడ్డారు. తూర్పుగోదావరి జిల్లా నిడదవోలులో శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమానికి సీఎం హాజరయ్యారు. మహిళా రిజర్వేషన్ల బిల్లు వీగిపోయేలా వ్యవహరించిన పార్టీలకు వ్యతిరేకంగా ఎన్డీయే పక్షాలతో కలిసి నిరసన ర్యాలీలో పాల్గొన్నారు. నిడదవోలు నుంచే దేశవ్యాప్త ఉద్యమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, మంత్రి కందుల దుర్గేష్, మహిళలతో కలిసి మండుటెండలో కి.మీ. మేర ర్యాలీ నిర్వహించారు. ▶మిగతా 2లో






# స్వచ్ఛత పాటిద్దాం.. స్వర్ణాంధ్ర నిర్మిద్దాం

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఏప్రిల్ 18)

విధ్వంసమైన రాష్ట్రాన్ని గాడిన పెడుతూ, అభివృద్ధే లక్ష్యంగా ఎన్డీయే ప్రభుత్వం ముందుకెళ్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛత పాటిస్తూ స్వర్ణాంధ్ర నిర్మాణానికి పాటుపడాలన్నారు. తూర్పుగోదావరి జిల్లా నిడదవోలులో మంత్రి కందుల దుర్గేష్ అధ్యక్షతన 'జలధార-జలహారతి' థీమ్‌తో శనివారం నిర్వహించిన స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. చెత్త నిర్వహణకు రూ.603 కోట్లతో 105 ఆధునిక ప్రాసెసింగ్ యూనిట్లు అక్టోబరుకల్లా వస్తాయన్నారు. పట్టణాల్లో 97% ఇళ్ల నుంచి చెత్త సేకరిస్తున్నామని, గ్రామాల్లోనూ పెంచుతామని తెలిపారు. అనంతరం రూ.5.50 కోట్లతో అభివృద్ధి చేస్తున్న నిడదవోలులోని మాలకోడు చెరువు పనులు పరిశీలించారు. రాష్ట్రంలో రూ.1,025 కోట్లతో నిర్మించనున్న మురుగుశుద్ధి కేంద్రాలకు శంకుస్థాపన చేశారు. ▶మిగతా 2లో

## స్వార్థ రాజకీయాల కోసం నారీశక్తిని అడ్డుకున్నారు ప్రధాని మోదీ



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,ఏప్రిల్ 18)

భారత నారీశక్తి ఎదగకుండా విపక్షాలు అడ్డుకున్నాయని ప్రధాని మోదీ (ాావీ వీశీసఱ) ఆక్షేపించారు. భారత మహిళల కలలను ధ్వంసం చేశారని విమర్శించారు. 131వ రాజ్యాంగ సవరణ బిల్లు లోక్‌సభలో వీగిపోయిన నేపథ్యంలో.. దేశ ప్రజలను ఉద్దేశించి శనివారం మోదీ ప్రసంగించారు. దేశ హితమే తమకు అత్యంత ముఖ్యమని, కొందరికి మాత్రం దేశం కంటే రాజకీయాలే ముఖ్యమని విమర్శించారు. దేశ హితం కోసం, నారీ శక్తి హితం కోసం బిల్లు తెచ్చామన్న ఆయన.. మహిళా శక్తిని ఈ దేశం ఇంకా చూడాల్సి ఉందన్నారు. స్వార్థ రాజకీయాల కోసం నారీ శక్తిని అడ్డుకున్నారని అన్నారు. " మహిళా బిల్లును కాంగ్రెస్, డీఎంకే, టీఎంసీ అడ్డుకున్నాయి. అలాంటి కుటుంబ పార్టీలు మహిళలను ఎదగనీయవు. ఆ పార్టీలు ఓడించింది బిల్లును కాదు.. మహిళా శక్తిని. తమకు జరిగిన అన్యాయాన్ని మహిళలు ఎప్పటికీ మర్చిపోరు. కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు కలిసి మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీశాయి. మహిళా బిల్లును అడ్డుకున్న పార్టీలకు తప్పకుండా శిక్ష పడుతుంది ▶మిగతా 2లో

## మహిళా బిల్లును వ్యతిరేకించి ఏం సాధించారు?: జగన్

### మహిళా రిజర్వేషన్ సవరణ బిల్లును వ్యతిరేకించిన పార్టీలపై జగన్ విమర్శలు
### ఈ పరిణామంతో మహిళలకు, దక్షిణ రాష్ట్రాలకు న్యాయం జరగలేదని వ్యాఖ్య

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఏప్రిల్ 18)




మహిళా రిజర్వేషన్ చట్ట సవరణ బిల్లును పార్లమెంటులో వ్యతిరేకించిన పార్టీలు తాము ఏం సాధించాయో ఆత్మపరిశీలన చేసుకోవాలని వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ తెలిపారు. ఈ బిల్లు ఆమోదం పొందకపోవడం వల్ల మహిళలకు, దక్షిణ భారత రాష్ట్రాలకు ఏకకాలంలో అన్యాయం జరిగిందని ఆయన అభిప్రాయపడ్డారు. లోక్‌సభలో ప్రవేశపెట్టిన 131వ రాజ్యాంగ ▶మిగతా 2లో

## 15వేల టన్నుల శనగ కొనుగోలుకు కేంద్ర మంత్రి హామీ

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఏప్రిల్ 18)

ధర మద్దతు పథకం (పీఎస్ఎస్) కింద అదనంగా 15వేల టన్నుల శనగల కొనుగోలుకు కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అనుమతి తెలిపారని వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడించారు.



మిగిలిన 68,750 టన్నుల కొనుగోలుకు చర్యలు తీసుకుంటామని, రైతులు ఆందోళన చెందొద్దని సూచించారు. విజయవాడలోని క్యాంపు కార్యాలయం నుంచి కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో శనివారం వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. రాష్ట్రంలో శనగ, మొక్కజొన్న రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని చౌహాన్‌కు అచ్చెన్నాయుడు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో శనగ సాగు గణనీయంగా పెరిగిందని, ▶మిగతా 2లో

## పవన్ కల్యాణ్‌కు తీవ్ర అస్వస్థత... హైదరాబాద్ అపోలో ఆసుపత్రిలో శస్త్రచికిత్స



### డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు విజయవంతంగా శస్త్రచికిత్స
### అధికారులతో సమావేశంలో అస్వస్థతకు గురైన పవన్
### వారం నుంచి పది రోజులు విశ్రాంతి తీసుకోవాలని వైద్యుల సూచన
### పూర్తిగా కోలుకోవడానికి సమయం పడుతుందని వెల్లడి
### పవన్ రాజకీయ కార్యదర్శి హరిప్రసాద్ ప్రకటన

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఏప్రిల్ 18)

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు శనివారం సాయంత్రం శస్త్రచికిత్స జరిగింది. గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన, శుక్రవారం ఉదయం అధికారులతో సమావేశంలో ఉండగా తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆయనను వెంటనే ఆసుపత్రికి తరలించారు. వ్యక్తిగత వైద్యుల సూచన మేరకు శుక్రవారం నాటి అధికారిక కార్యక్రమాలను కూడా పవన్ కల్యాణ్ రద్దు చేసుకున్నారు. ఆసుపత్రిలో ఆయనకు వైద్య పరీక్షలతో పాటు ఎంఆర్ఐ కూడా నిర్వహించారు.

## ఏపీకి కొత్త రైల్వే లైన్లు... కేంద్రానికి సీఎం చంద్రబాబు కృతజ్ఞతలు

### ఆంధ్రప్రదేశ్‌కు కొత్త రైల్వే ప్రాజెక్టుకు కేంద్ర కేబినెట్ ఆమోదం
### నిడదవోలు-దువ్వాడ మధ్య 3వ, 4వ లైన్లకు గ్రీన్ సిగ్నల్

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఏప్రిల్ 18)

ఆంధ్రప్రదేశ్‌కు కీలకమైన రైల్వే ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపడం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీకి ఆయన ఎక్స్ వేదికగా ధన్యవాదాలు తెలిపారు. రాజమండ్రి సమీపంలోని నిడదవోలు నుంచి విశాఖపట్నం సమీపంలోని ▶మిగతా 2లో

# దత్తపుత్రుడు జగన్ గారి తెర తొలగింది: షర్మిల

"కేసుల నుంచి రక్షణ కోసం బానిసగా బ్రతకాలా? బీజేపీ బిల్లులకు గొర్రెలా గుడ్డిగా తలాడించాలా? మోదీ మెప్పుకోసం సొంత కాకిలెక్కలు అల్లాలా?" అని నిలదీశారు. మహానేత వైఎస్ఆర్ సిద్ధాంతాలను, విలువలను జగన్ మంటగలిపారని, దీనిపై ఆయన ఆత్మవిమర్శ చేసుకోవాలని హితవు పలికారు. రాజ్యాంగానికి విఘాతం కలిగించే బిల్లును విపక్షాలు అడ్డుకుంటే, ఆ బిల్లును అడ్డుకోవడం ద్వారా ఏం సాధించారని జగన్ ప్రశ్నించడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. ఈ దొంగ బిల్లుకు ఓటేసి జగన్ ఏం సాధించారని, కోట్లాది ఆంధ్రప్రదేశ్ ప్రజల మనోభావాలను గాయపరిచారని మండిపడ్డారు.మహిళా రిజర్వేషన్ బిల్లును డీలిమిటేషన్‌కు ముడిపెట్టడం జగన్ అవివేకానికి నిదర్శనమని షర్మిల అన్నారు. మహిళల 33 శాతం రిజర్వేషన్లకు కాంగ్రెస్ పార్టీ సహా ఎవరూ వ్యతిరేకం కాదని, కానీ బీజేపీ ప్రభుత్వం దాని అమలును ఆలస్యం చేసేందుకే డీలిమిటేషన్, జనాభా లెక్కలు అనే నిబంధనలు పెట్టిందని ఆరోపించారు. మహిళా రిజర్వేషన్లు, నియోజకవర్గాల పునర్విభజనపై తమ పార్టీ వైఖరి స్పష్టంగా ఉందని తెలిపారు. 2026 జనాభా లెక్కలు, కులగణన పూర్తయ్యాక, ఆ గణాంకాల ఆధారంగా ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు న్యాయం చేస్తూ రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. తక్షణమే ప్రస్తుతమున్న 543 లోక్‌సభ స్థానాలకే మహిళా రిజర్వేషన్లను వర్తింపజేయాలని కాంగ్రెస్ పార్టీ కోరుతోందని వివరించారు.అధికారిక గణాంకాలు లేకుండానే సీట్లు పెంచి దేశాన్ని ఉద్ధరిస్తున్నామని బీజేపీ చెబితే, జగన్ గుడ్డిగా నమ్మడం రాష్ట్ర ప్రజలను మోసం చేయడమేనని షర్మిల అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీ అంటే బాబు, జగన్, పవన్ అని, ఈ మూడు పార్టీలూ మోదీ మెప్పుకోసమే పనిచేస్తున్నాయని ఆరోపించారు. రాష్ట్రంలో నిజమైన ప్రతిపక్షం కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని, ప్రజల హక్కుల కోసం పోరాడుతున్నది తామేనని ఆమె పేర్కొన్నారు.

# స్వార్థ రాజకీయాల కోసం నారీశక్తిని అడ్డుకున్నారు ప్రధాని మోదీ

### ఆ పాపం వదిలిపెట్టదు

మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకున్న పాపం వారిని వదిలిపెట్టదు. అన్ని విషయాలను మహిళలు గమనిస్తూనే ఉన్నారు. మహిళలు తమ హక్కు కోసం 40 ఏళ్లుగా పోరాడుతున్నారు. రిజర్వేషన్ల కోసం ఎందరో మహిళలు పోరాటం చేశారు. ఎంతో నిజాయతీతో తెచ్చిన బిల్లును ప్రతిపక్ష నేతలు అడ్డుకున్నారు. మహిళా బిల్లు క్రెడిట్ తీసుకోవాలని విపక్ష నేతలకు విజ్ఞప్తి చేశాం. అన్ని రాష్ట్రాలకు సమాన బలం దక్కేలా బిల్లు తీసుకొచ్చాం. మహిళా బిల్లును అడ్డుకొని విపక్షాలు భ్రూణహత్యకు పాల్పడ్డాయి. ఈ భ్రూణహత్యలో ప్రధాన పాపం కాంగ్రెస్, టీఎంసీ, డీఎంకే, ఎస్పీ పార్టీలదే. మహిళలకు రిజర్వేషన్ ఇవ్వడం విపక్షాలకు ఇష్టం లేదు.

కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు ప్రాయశ్చిత్తం చేసుకోవాలి. కాంగ్రెస్ పార్టీ.. మహిళా రిజర్వేషన్ బిల్లును గతంలో చాలాసార్లు అడ్డుకుంది. మహిళా బిల్లును అడ్డుకొని విపక్ష పార్టీలు నిజస్వరూపం చూపించాయి. కాంగ్రెస్ పార్టీ పరాన్న జీవిలా బతికేస్తోంది. స్థానిక పార్టీలపై ఆధారపడి ఆ పార్టీ జీవిస్తోంది. మహిళా బిల్లుపై అవే కుట్రలు, కుతంత్రాలు చేశారు. కాంగ్రెస్, తృణమూల్, సమాజ్‌వాదీ, డీఎంకేకు ప్రజలు బుద్ధి చెబుతారు. నారీశక్తి వందన్ అధినియం బిల్లు వ్యతిరేకులు తగిన మూల్యం చెల్లించుకుంటారు.

### అదే కాంగ్రెస్ నైజం

డీలిమిటేషన్‌పై కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు అసత్యాలు ప్రచారం చేశాయి. స్వార్థ రాజకీయాలతో ఆయా రాష్ట్రాల ప్రజలనూ మోసం చేస్తున్నాయి. డీలిమిటేషన్ వల్ల ఏ రాష్ట్రానికీ నష్టం జరగదని స్పష్టంగా చెప్పాను. అన్ని రాష్ట్రాలకు లోక్‌సభలో ప్రాతినిధ్యం పెరుగుతుందని హామీ ఇచ్చాను. బిల్లు ఆమోదం పొందితే అన్ని రాష్ట్రాల్లో సీట్లు పెరిగేవి. సీట్లు పెరిగితే కాంగ్రెస్, టీఎంసీ, ఎస్పీ వంటి అన్ని పార్టీలకు ప్రయోజనమే. రామ్ మనోహర్ లోహియా స్వప్నాలను సమాజ్‌వాదీ పార్టీ తుంగలో తొక్కింది. కాంగ్రెస్ పార్టీ సంస్కరణలకు ఎప్పుడూ వ్యతిరేకమే. జన్‌ధన్, డిజిటల్ పేమెంట్స్, జీఎస్టీని, ఆర్టికల్ 370 రద్దు, ట్రిపుల్ తలాక్ రద్దును కూడా కాంగ్రెస్ వ్యతిరేకించింది. ఉగ్రవాదం, నక్సలిజం విషయాల్లోనూ కాంగ్రెస్ వైఖరి మర్చిపోలేం. సంస్కరణ పేరు వింటే చాలు.. కాంగ్రెస్ వెంటనే వ్యతిరేకిస్తుంది. ఆ పార్టీవన్నీ నెగటివ్ రాజకీయాలు. ఏ సంస్కరణ వచ్చినా కాంగ్రెస్ అడ్డుకుంటుంది.. దుష్ప్రచారం చేస్తుంది. ప్రజలను తప్పుదోవ పట్టించడం కాంగ్రెస్‌కు వెన్నతో పెట్టిన విద్య. దేశానికి మేలు చేసే ప్రతి నిర్ణయాన్నీ అడ్డుకోవడం కాంగ్రెస్ నైజం. సైనికుల వన్ ర్యాంక్, వన్ పెన్షన్‌ను 40 ఏళ్లపాటు కాంగ్రెస్ అడ్డుకుంది. దేశంలోని మహిళలు, యువతులు కలిసి కాంగ్రెస్‌కు గట్టిగా జవాబిస్తారు" అని మోదీ అన్నారు.

**మొదటిపేజీ తరువాయి**

# మహిళా బిల్లును వ్యతిరేకించి ఏం సాధించారు?: జగన్

సవరణ బిల్లు, 2026కు మూడింట రెండొంతుల మెజారిటీ లభించని నేపథ్యంలో జగన్ ఎక్స్ వేదికగా స్పందించారు. 2026 జనాభా లెక్కల ఆధారంగా డీలిమిటేషన్ (నియోజకవర్గాల పునర్విభజన) చేపడితే దక్షిణ రాష్ట్రాల పరిస్థితి మరింత దారుణంగా తయారవుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు."ప్రతిపక్ష పార్టీలు తీవ్రంగా ఆత్మపరిశీలన చేసుకోవాలి. అసలు వాళ్లు ఏం సాధించారు? వాస్తవ పరిస్థితి చూస్తే, దక్షిణాది రాష్ట్రాల సంఖ్యాబలం (సీట్లు) తగ్గిపోతుంది, మరోవైపు మహిళా రిజర్వేషన్ బిల్లు కూడా వాయిదా పడింది. దీనివల్ల దక్షిణాదికి న్యాయం జరగలేదు, మహిళలకూ న్యాయం అందలేదు.ఒకవేళ 2026లో జనాభా లెక్కలు తీస్తే, దక్షిణాది పరిస్థితి మరింత దారుణంగా తయారవుతుంది. కుటుంబ నియంత్రణ విషయంలో ఎంతో క్రమశిక్షణతో వ్యవహరించినందుకు దక్షిణాది రాష్ట్రాలను మరింతగా శిక్షించినట్లు అవుతుంది. జనాభాను నియంత్రించిన పాపానికి మా ప్రాతినిధ్యాన్ని తగ్గించడం ఎంతవరకు సమంజసం? ఇది దక్షిణాదిపై చూపిస్తున్న వివక్ష కాదా? రాజకీయ పార్టీలు ఈ అన్యాయంపై ఎందుకు మౌనంగా ఉంటున్నాయో అర్థం కావడం లేదు" అని జగన్ ట్వీట్ చేశారు.

# ఏపీకి కొత్త రైల్వే లైన్లు... కేంద్రానికి సీఎం చంద్రబాబు కృతజ్ఞతలు

దువ్వాడ వరకు 3వ, 4వ రైల్వే లైన్ల నిర్మాణానికి కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ ప్రాజెక్టులో భాగంగా గోదావరి నదిపై 4.3 కిలోమీటర్ల పొడవైన రైల్వే వంతెన నిర్మించనున్నారని చంద్రబాబు తన ట్వీట్‌లో పేర్కొన్నారు. దీనివల్ల ఆ మార్గంలో ట్రాఫిక్ రద్దీ గణనీయంగా తగ్గి, ప్రయాణ సమయం ఆదా అవుతుందని వివరించారు. ఈ కొత్త లైన్లు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలను అనుసంధానిస్తూ ప్రయాణికులకు, సరుకు రవాణాకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటాయని తెలిపారు.అంతేకాకుండా, అన్నవరం, అంతర్వేది, ద్రాక్షారామం వంటి ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రాలకు వెళ్లే భక్తులకు మెరుగైన ప్రయాణ సౌకర్యం అందుబాటులోకి వస్తుందని ముఖ్యమంత్రి అన్నారు. ఈ ప్రాజెక్టు రాష్ట్ర పారిశ్రామిక వృద్ధికి, ఓడరేవు ఆధారిత ఆర్థిక వ్యవస్థల అభివృద్ధికి కీలకమని అభిప్రాయపడ్డారు. స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ లక్ష్యాల సాధన దిశగా ఈ ప్రాజెక్టులు మరో ముందడుగు అని చంద్రబాబు పేర్కొన్నారు.

# స్వచ్ఛత పాటిద్దాం.. స్వర్ణాంధ్ర నిర్మిద్దాం

### 2047కు 50% పచ్చదనం లక్ష్యం

'డిసెంబరు నాటికి 7.14 లక్షల పెరటితోటలు, లక్ష ఇంకుడుగుంతలు, 8 వేల సామాజిక ఇంకుడుగుంతలు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ సూచించిన మ్యాజిక్ డ్రెయిన్లు ఏర్పాటుచేస్తాం. చెత్తనుంచి విద్యుదుత్పత్తికి మరో ఆరు యూనిట్లు ఏర్పాటుచేస్తున్నాం. రాష్ట్రంలో పచ్చదనం 31.33% ఉంది. 2030 నాటికి 37%, 2047కు 50% పెంచాలన్నది లక్ష్యం. సీఎంగా వరుసగా మూడోదఫా గోదావరి పుష్కరాలు నిర్వహించే అదృష్టం నాకు లభించింది. వచ్చే ఏడాది బ్రహ్మాండంగా నిర్వహిస్తాం. త్వరలోనే అభివృద్ధి పనులకు శ్రీకారం చుడతాం. రాజధాని అమరావతికి ఇప్పటికే 33వేల ఎకరాలను రైతులు స్వచ్ఛందంగా ఇవ్వగా తాజాగా మరో 10 గ్రామాల రైతులు 17వేల ఎకరాలు ఇచ్చారు' అని సీఎం తెలిపారు.

### మాలకోడు చెరువును పరిశీలించి,వివరాలు తెలుసుకుంటున్న చంద్రబాబు

### జిల్లా అధికారులకు కితాబు

ప్రభుత్వం అందిస్తున్న 45 సేవల్లో రాష్ట్ర సగటు కంటే తూర్పుగోదావరి మెరుగ్గా ఉందని.. జిల్లా కంటే నిడదవోలు మెరుగ్గా ఉందని కలెక్టర్, అధికారులను ప్రశంసించారు. సేవల్లో రాష్ట్రం 72.38% సంతృప్తి స్థాయి ఉంటే జిల్లాలో 75.37%, నిడదవోలులో 79.34% ఉందన్నారు. ఆర్టీసీ, రెవెన్యూ, అన్నక్యాంటీన్, ఆర్టీఏ, అగ్నిమాపక శాఖల అధికారులు పనితీరు మెరుగుపరుచుకోవాలని సూచించారు. సభలో భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, మంత్రి నిమ్మల రామానాయుడు, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి, రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఛైర్మన్ బూరుగుపల్లి శేషారావు, ఐజీ అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# 15వేల టన్నుల శనగ కొనుగోలుకు కేంద్ర మంత్రి హామీ

ఇప్పటివరకు 94,500 టన్నులు కొనుగోలు చేశామని వెల్లడించారు. అదనంగా 1,78,250 టన్నులు కొనాలని కోరగా.. కేంద్రమంత్రి 15వేల టన్నుల కొనుగోలుకు అనుమతించారు. మొక్కజొన్న పంటను కనీస మద్దతు ధర కంటే తక్కువకు అమ్ముకోవాల్సి వస్తోందని మంత్రి వివరించారు. వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసి, రైతులకు అండగా నిలవాలని కోరారు. మిర్చి, పొగాకు రైతులు పంట మార్పిడి చేపట్టి, మొక్కజొన్న సాగు విస్తీర్ణాన్ని పెంచారని, దీంతో ఉత్పత్తి పెరిగిందని అచ్చెన్న తెలిపారు. ఇరాన్ యుద్ధ ప్రభావంతో ఇథనాల్ ఉత్పత్తిలో నూకల వినియోగం పెరగడంతో మొక్కజొన్నకు డిమాండ్ తగ్గిందని చెప్పారు. సహచర కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషితో మాట్లాడి మొక్కజొన్న కొనుగోలుపై త్వరలోనే సానుకూల నిర్ణయం తీసుకునేలా చర్యలు చేపడతామని శివరాజ్‌సింగ్ చౌహాన్ హామీ ఇచ్చారు.

# ఆడపడుచుల ఆత్మాభిమానాన్ని దెబ్బతీశారు

అంతకుముందు మీడియాతో సీఎం మాట్లాడుతూ "కొన్ని రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని సాకులు చెప్పి ఈ బిల్లును అడ్డుకోవడం బాధ కలిగించింది. రాజకీయ ఎజెండా కోసం బిల్లు వీగిపోయేలా ఇండియా కూటమి దుర్మార్గానికి ఒడిగట్టింది. ప్రజలు ఎన్నుకుంటేనే చట్టసభలకు వచ్చారు. మహిళా సాధికారత కోసం చట్టాలు చేయాల్సింది పోయి వారికి ద్రోహం చేసే పరిస్థితికి వచ్చారు" అని మండిపడ్డారు.

### మహిళల ఎదుగుదల చూసి ఓర్వలేకనే..

"ఈ రోజు పంచాయతీల్లో మహిళల ప్రాతినిధ్యం పెరిగింది. ఉద్యోగాల్లో 33% ఉన్నారు. అన్నిచోట్లా సమర్థంగా పనిచేస్తున్నారు. వారు చట్టసభల్లోకి వస్తే అందరికీ న్యాయం జరుగుతుంది. 2017లోనే మద్దతుగా అసెంబ్లీలో తీర్మానం చేసి పంపాం. వచ్చే ఎన్నికల్లో మహిళలకు రిజర్వేషన్లు అమలుచేయాలని ప్రధాని సవరణ బిల్లు తెస్తే.. ఇప్పుడూ వారే అడ్డుకున్నారు. ఆ పార్టీకి మహిళలంటే అంత చులకనా? వారి సొంతింట్లో ఆడబిడ్డల ఎదుగుదలనూ చూడలేని ద్వేషం వారిది. ఇలాంటివారికి ఎన్నికల్లో డిపాజిట్లు రాకుండా చేయాల్సిన బాధ్యత అందరిదీ" అని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

### మహిళా బిల్లు సాధించేవరకూ పోరాడతాం

"మహిళలను గౌరవించడం మన సంస్కృతి. ఇండియా కూటమి చేసిన ద్రోహానికి నిరసనగా నిడదవోలులో చేపట్టిన కార్యక్రమంతో ఇంటింటా చైతన్యం తెస్తాం. మహిళా సాధికారతకు అడ్డంకులు సృష్టించకుండా ఉండాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది. ప్రతిజ్ఞ చేసి చెబుతున్నా.. ప్రజాచైతన్యం తెస్తాం. రిజర్వేషన్లు వచ్చేవరకూ మహిళల తరఫున పోరాడే బాధ్యత ఎన్డీయే తీసుకుంటుంది. ప్రతిసారీ మహిళలను మోసం చేయడం కాంగ్రెస్‌కు అలవాటుగా మారింది. 1996 నుంచి మూడు దశాబ్దాలు మోసగించారు. ఇప్పుడిది 2034కు వెళ్తుంది. ఎప్పటికి పూర్తవుతుందో దేవుడికే తెలియాలి.. బాధ అనిపిస్తుంది' అని చంద్రబాబు ఆవేదనకు గురయ్యారు.

"1996లో దేవేగౌడ ప్రధాని.. నేను యునైటెడ్ ఫ్రంట్ కన్వీనర్‌ను. నాడు బిల్లు ప్రవేశపెట్టాలని ప్రయత్నిస్తే కాంగ్రెస్ మద్దతిచ్చి, తర్వాత ఒప్పుకోలేదు. వాజ్‌పేయీ ప్రధానిగా ఉన్నప్పుడు 1998, 1999, 2002, 2003లో బిల్లు తీసుకొచ్చారు. రాజ్యాంగసవరణ అవసరమైన ప్రతిసారీ కాంగ్రెస్ అడ్డుకుంది. 2010లో యూపీఏ ప్రభుత్వం రాజ్యసభలో బిల్లు ఆమోదిస్తే భాజపా సమర్థించింది. కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి ఉంటే లోక్‌సభకు ఎందుకు తీసుకురాలేదు? వెనక్కి తీసుకుని మళ్లీ ద్రోహం చేసింది' అని చంద్రబాబు గుర్తుచేశారు. "ప్రధాని మోదీ 2023లో రిజర్వేషన్ బిల్లు తెస్తే అందరూ సహకరించారు. 2026లో జనాభా లెక్కలు పూర్తయ్యాక పునర్విభజన చేపట్టి రిజర్వేషన్‌కు ముందుకు రావాలి. ఈసారి లెక్కల తర్వాత చేయాలంటే 2029 వరకు సాధ్యం కాదని గ్రహించిన ప్రధాని.. ఆడబిడ్డలకు సముచిత స్థానం ఇచ్చేందుకు రాజ్యాంగ సవరణకు వస్తే కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు ఎందుకు ఓటేయలేదు" అని సీఎం ప్రశ్నించారు. 'డీలిమిటేషన్ వల్ల దక్షిణాది, చిన్న రాష్ట్రాలకు అన్యాయం అంటున్నారు. ఆ లాజిక్ నాకు అర్థం కావట్లేదు. 50% పెరుగుతాయని చెప్పినా ఎందుకు వ్యతిరేకించారు? నేను 2017లోనే తీర్మానం పెట్టాను. కేంద్రంలో నాయకత్వానికి 1996, 1998, 1999, 2002, 2003, 2024లో చాలా దగ్గరగా ఉన్నా' అని పేర్కొన్నారు.

# మానసిక దివ్యాంగుల పాఠశాలకు ఫ్రిడ్జ్ బహూకరించిన శ్యామల కాశిరెడ్డి

### 14 ఏళ్లుగా విద్యారంగానికి చేయూత అందిస్తున్న శ్యామల వెంకటరెడ్డి ఫౌండేషన్




**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, ఏప్రిల్ 18)**

సాటి మనిషికి చేతనైనంత తోడ్పాటు అందించడమే నిజమైన మానవత్వం అని శ్రీ శ్యామల వెంకట్ రెడ్డి ఫౌండేషన్ కన్వీనర్ ముత్తిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. శనివారం కనిగిరి కొత్తూరులోని మానసిక వికలాంగుల పాఠశాలకు శ్రీ శ్యామల వెంకటరెడ్డి ఫౌండేషన్ అధినేత శ్యామల కాశిరెడ్డి సహకారంతో ఆయన జన్మదిన సందర్భంగా 20వేల విలువగల ఫ్రిడ్జ్ ను బహుకరించారు. ఫ్రిడ్జ్ ను ముత్తిరెడ్డి వెంకటరెడ్డి పాఠశాల ప్రిన్సిపాల్ సునీత రెడ్డికి అందించారు. ఈ సందర్భంగా ముత్తిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ నేటి యాంత్రిక రంగంలో తమ కోసం బతకడమే కాకుండా సమాజంలో కష్టాల్లో ఉన్నవారికి,పేద విద్యార్థులకు అండగా నిలుస్తున్న శ్రీ శ్యామల వెంకట్ రెడ్డి ఫౌండేషన్ సేవలు అభినందనీయమని అన్నారు. గత 14 ఏళ్లుగా విద్యారంగానికి చేయూత అందిస్తున్న వ్యక్తి శ్రీ శ్యామల కాశిరెడ్డి అని కొనియాడారు. నిష్కల్మషమైన మనసుతో సేవ చేయడం, ఎదుటివారికి తోడుగా నిలబడడం ద్వారా సమాజ హితానికి కృషి చేయడం శ్రీ శ్యామల వెంకటరెడ్డి ఫౌండేషన్ యొక్క ముఖ్య ఉద్దేశమని అన్నారు. రాబోయే కాలంలో ప్రతి ఏడాది ఈ ఫౌండేషన్ ద్వారా విద్యారంగానికి ఎక్కువగా ప్రాధాన్యత ఇస్తామని ఆయన అన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ సునీతా రెడ్డి మాట్లాడుతూ దాత శ్రీ శ్యామల వెంకట్ రెడ్డి ఫౌండేషన్ అధినేత శ్యామల కాశిరెడ్డి పెద్ద మనసు చేసుకొని వికలాంగుల పాఠశాలకు సహకారం అందించినందుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. పాఠశాలలోని విద్యార్థులు, ఉపాధ్యాయులు, శ్యామల కాశిరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పాఠశాలల్లోని వికలాంగుల విద్యార్థులకు, గార్లపేట రోడ్డులో ఉన్న వృద్ధాశ్రమంలోని వృద్ధులకు భోజన వసతి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో షేక్ మస్తాన్ షరీఫ్, నల్లబోతుల నాగరాజు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# పోషణ పక్వాడపై అవగాహన







**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఏప్రిల్ 18)**



ఉలవపాడు ప్రాజెక్టు పరిధిలోని గుడ్లూరు వన్ సెక్టార్‌లోని గుడ్లూరు పంచాయతీలో గుడ్లూరు అంగన్వాడి సెంటర్ నందు ఉలవపాడు ప్రాజెక్టు సిడిపిఓ మాధవి లత ఆదేశాల మేరకు పోషణ పక్వాడ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుడ్లూరు ఎంపీడీవో వై వెంకటేశ్వరరావు సూపర్వైజర్ నాగలక్ష్మి మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి హాజరైన గర్భవతులు, బాలింతలు, ఏడు నెలల నుండి ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు పోషణ పక్వాడ గురించి తెలియజేశారు. చిన్నపిల్లల మానసిక వికాసానికి అడ్డంగా మారుతున్న సెల్ ఫోన్లు, టీవీలకు దూరంగా ఉంచేందుకు ప్రత్యేక కార్యక్రమం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొచ్చాయన్నారు. అలాగే రోజువారి ఆహారపు అలవాటుగా మారుతున్న జంక్ ఫుడ్ తీసుకోవడం వలన పిల్లలు అనేక ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారన్నారు. జంక్ ఫుడ్ వలన కలిగే నష్టాల పై అవగాహన కల్పించారు. పిల్లలు ఎక్కువగా సెల్ ఫోన్లు, టీవీలు చూడటం వలన వారి మానసిక వికాసం దెబ్బతింటుందని, తద్వారా ఆలోచన శక్తి, తెలివితేటలు, సృజనాత్మకత మందగిస్తుందన్నారు. అలాగే మరి కొంతమందిలో మాటలు రాకపోవడం, చూపు మందగించడం, ఊహాశక్తి లోపించటం, తదితర సమస్యలు తలెత్తుతాయని బుల్లితెరకు చిన్నపిల్లలను దూరంగా ఉంచేందుకు చక్కటి కథలు, ఆటపాటల ద్వారా భాష నైపుణ్యాలు ఆరుబయట ఆటలను ఆడించడం సంస్కృతి సాంప్రదాయాలపై అవగాహన కల్పించడం వంటివి చేయాలని అంగనవాడి కార్యకర్తలకు, గర్భవతులకు, బాలింతలకు సూచించారు. ఇటీవల కాలంలో జంక్ ఫుడ్ వినియోగించడం పెరిగిందన్నారు. ముఖ్యంగా బాలింతలు, గర్భవతులు ఈ ఆహారం తీసుకోవడం వలన మధుమేహం, గుండె జబ్బులు, మూత్రపిండాల సమస్యలు, ఎక్కువగా తలెత్తుతున్నాయని, పోషణ పక్వాడ కార్యక్రమం ద్వారా అవగాహన కల్పిస్తూ ప్రకృతి సహజ సిద్ధమైన చిరుధాన్యాలు, ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు తీసుకునేలా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గుడ్లూరు ఎంపీడీవో వై వెంకటేశ్వరరావు, అంగన్వాడీ కార్యకర్తలు, గర్భవతులు, బాలింతలు, పిల్లలు పాల్గొన్నారు.


ప్రకాశం

మార్కాపురం

బాపట్ల

షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
19.04.26 ఆదివారం




## శుభ్రతతో పాటు జల సంరక్షణే ధ్యేయంగా ముందుకు సాగాలి

### జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, ఏప్రిల్ 18)

శుభ్రతతో పాటు జల సంరక్షణ ధ్యేయంగా అధికారులు, సిబ్బంది ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత అన్నారు. శనివారం పట్టణంలోని చెరువు అలుగు వద్ద స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు శుభ్రతను పాటించి ఇళ్ళ ముందు వీధుల్లో చెత్త వేయకుండా తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. అదేవిధంగా జలధార - జల హారతి కార్యక్రమం ద్వారా నీటి సంరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల ప్రకారం వంద రోజులు ప్రణాళికలు చెరువులు, ట్యాంకులను శుభ్రం చేసి వర్షాకాలం నాటికి సిద్ధంగా ఉంచాలని తెలిపారు. ఈ కార్యక్రమం జూన్ 14 వరకు జరుగుతుందని జలవనుల పెంపునకు అధికారులు త్వరితగతిన చర్యలు తీసుకోవాలని వివరించారు. ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ ఎక్కడ ఎక్కడ నిల్వ చేస్తే భవిష్యత్తులో నీటి సమస్య రాకుండా ఉంటుందో అధికారులు చూడాలన్నారు. అందుకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. సమిష్టి కృషితో మార్కాపురం ప్రాంతంలో నీటి సమస్య లేకుండా ముందుకు సాగుతామని వివరించారు. అనంతరం విద్యార్థులతో కలిసి ప్రతిజ్ఞ కార్యక్రమంలో అధికారులు, ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు, ఆర్డీవో ప్రభాకర్, మున్సిపల్ కమిషనర్ నారాయణరావు, మార్కాపురం ఏఎంసి ఛైర్మన్ మాలపాటి వెంకట్‌రెడ్డి, బిజెపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పివి కృష్ణారావు, ఇతర నాయకులు, ప్రజలు పాల్గొన్నారు. (తరువాయి 4లో...)

## పారిశుధ్యం, తాగునీటి పథకాల నిర్వహణ పై ప్రత్యేక దృష్టి సారించాలి

### అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ పి రాజాబాబు

(షణ్ముఖ వెలుగు, మద్దిపూడి, ఏప్రిల్ 18)





ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనతో పాటు పారిశుధ్యం, త్రాగునీటి పథకాల నిర్వహణ పై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు, అధికారులను ఆదేశించారు. 'పల్లెనిద్ర' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రాత్రి మండలంలోని గుండ్లసముద్రం గ్రామంలో నిద్రించిన కలెక్టర్ శనివారం వేకువ జామునే గ్రామంలో సంబంధిత పంచాయతీ పరిధిలోని ఎస్టి రాజుపాలెంలో విస్తృతంగా పర్యటించారు. గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణ, త్రాగునీటిని సరఫరా చేస్తున్న తీరును ప్రత్యక్షంగా పరిశీలించారు. గ్రామస్తులతో మాట్లాడి ప్రభుత్వం అందిస్తున్న సేవలతోపాటు స్థానిక సమస్యలపై ఆరా తీశారు. వారి నుంచి అర్జీలను స్వీకరించారు. గ్రామంలో నీటి సమస్య ఉందని, అలాగే రోడ్డు సమస్య కూడా ఉందని గ్రామస్తులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు రాగా, జిల్లా కలెక్టర్ స్పందిస్తూ, రోడ్డు సమస్యను పరిశీలించి పరిష్కరించడం జరుగుతుందని, వేసవి గ్రామంలో తాగునీటి సమస్య లేకుండా సత్వరం చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. అనంతరం ప్రాథమిక పాఠశాలను సందర్శించి ఎంత మంది విద్యార్థులు చదువుతున్నారు. క్లాస్ వారీగా ఎంత మంది విద్యార్థులు ఉన్నారు, స్కూల్ లో చదువుతున్న విద్యార్థులు ఎక్కడి నుండి వస్తున్నారు తదితర వివరాలను విద్యా శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించి బాగా చదువుకోవాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఎస్‌టి రాజుపాలెంలోని అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించారు. తదుపరి గుండ్లసముద్రం పంచాయతీ పరిధిలోని మిరప చేళ్ళలో పనులు చేస్తున్న కూలీలతో జిల్లా కలెక్టర్ మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోవడం జరిగింది. ఉపాధి హామీ పథకం కింద పనులు చేపట్టడంతో పాటు పనిదినాలు కల్పించడం జరుగుచున్నదని, పని దినాలను సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కూలీలకు సూచించారు. అనంతరం గుండ్లసముద్రం లోని చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. తడి చెత్త, పొడి చెత్తను వేరు చేయడంతో పాటు వర్మీ కంపోస్టును తయారు చేస్తున్న తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని విలేజ్ హెల్త్ క్లినిక్‌ను సందర్శించి రోగులకు అందిస్తున్న వైద్య సేవల గురించి ఆరా తీశారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించడంలో నిర్లక్ష్యం వహించరాదని స్పష్టం చేశారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట కందుకూరు సబ్ కలెక్టర్ హిమవంశి, ప్రత్యేక అధికారి కళావతి, జడ్పీ సీఈవో చిరంజీవి, డ్వామా పిడి జోసఫ్ కుమార్, డిపిఓ వెంకటేశ్వరరావు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ నాగేశ్వరరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఇతర అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు. (తరువాయి 4లో...)



## ఆర్‌ఎంపీ డాక్టర్ కోటిరెడ్డి హత్య కేసులో వీడిన మిస్టరీ

### భార్యే హంతకురాలు

### హత్య కేసును చాకచక్యంగా చేదించిన పోలీసులు

### పాయసంలో 50 నిద్ర మాత్రలు కలిపిన భార్య, హత్యకు సహకరించిన కూతురు మరో వ్యక్తి

### మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన డిఎస్పీ

(షణ్ముఖ వెలుగు, అద్దంకి, ఏప్రిల్ 18)

ధర్మవరం గ్రామంలో ఈనెల 11వ తేదీన ఆర్‌ఎంపీ డాక్టర్ కోటిరెడ్డి దారుణ హత్య కలకలం రేపిన సంగతి విదితమే. ఈ సంఘటన గ్రామం మొత్తాన్ని ఉలిక్కిపడేలా చేసింది. అసలు కోటిరెడ్డిని ఎవరు చంపారు, ఎందుకు చంపారు అనే సందేహాలు ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేశాయి. పోలీసులకు మృతుడి భార్య ఆదిలక్ష్మి గుర్తు తెలియని వ్యక్తులు వైద్యం కోసం అని వచ్చి మాస్కు ధరించి, తన కాళ్లు చేతులు కట్టేసి, నోట్లో గుడ్డలు కుక్కి దారుణంగా హత్య చేశారని పోలీసులకు కట్టు కథ చెప్పింది. భార్య స్టేట్మెంట్ నమోదు చేసుకున్న 4

## రోడ్డు ప్రమాద రహిత జిల్లాగా మార్చేందుకు సంబంధిత శాఖలు పనిచేయాలి

### ప్రకాశంజిల్లా కలెక్టర్ పి రాజాబాబు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 18)

రోడ్డు ప్రమాద రహిత జిల్లాగా ప్రకాశాన్ని మార్చేందుకు మరింత సమన్వయంతో సంబంధిత శాఖలు పనిచేయాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు చెప్పారు. శనివారం కలెక్టరేట్లో ఆయన అధ్యక్షతన జిల్లాస్థాయి రోడ్డు భద్రతా కమిటీ సమావేశం జరిగింది. జిల్లాలో రోడ్డు ప్రమాదాల కట్టడికి తీసుకుంటున్న చర్యలు, పురోగతిపై ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజుతో కలిసి ఆయన సమీక్షించారు. గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు, చర్యల నివేదికను డిటిసి ఆర్ సుశీల ఈ సందర్భంగా వివరించారు. దీనిపై కలెక్టర్ మాట్లాడుతూ ఇంజనీరింగ్ లోపాలు, ఎన్ఫోర్సుమెంటులో నిర్లక్ష్యం కారణంగా ఎట్టి పరిస్థితుల్లోనూ రోడ్డు ప్రమాదాలు జరగకూడదని స్పష్టం చేశారు. పార్కింగ్ ప్రదేశాలలోనే వాహనాలు నిలిపేలా చూడాలని, వెండింగ్ జోన్స్ లోనే దుకాణాలు ఉండేలా సమర్థంగా పర్యవేక్షించాలని చెప్పారు. సంబంధిత అంశాలలో వివిధ శాఖల మధ్య మరింత సమన్వయం కోసం జేఏసీ ఏర్పాటు చేస్తామని చెప్పారు. వాట్సప్ గ్రూపు ద్వారా సమాచారాన్ని ఎప్పటికప్పుడు పంచుకునే సదుపాయం కల్పిస్తామన్నారు. నిర్దిష్టంగా ఆదేశాలు వచ్చేవరకూ ఆగకుండా ఈ గ్రూపులో పంచుకునే సమాచారం ఆధారంగా సంబంధిత శాఖలు సత్వరమే స్పందించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రమాద కేంద్రాలుగా రహదారుల వెంట ఉన్న ప్రాంతాలలో శాశ్వత ప్రాతిపదికన అవసరమైన చర్యలు చేపట్టాలని చెప్పారు. ఇందుకోసం దీర్ఘకాలం వేచి చూడకుండా తాత్కాలిక ప్రాతిపదికన తక్షణ చర్యలు తీసుకోవడంపైనా దృష్టి సారించాలని కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. అవసరమైన చోట స్పీడ్ బ్రేకర్లు, సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. సి.ఎస్.ఆర్. ఫండ్స్ ను రహదారి భద్రతకు వినియోగించేందుకు ప్రాధాన్యం ఇవ్వాలని చెప్పారు. ఎస్పీ మాట్లాడుతూ (తరువాయి 4లో...)

## పారిశుధ్య నిర్వహణకు ప్రజల సహకారం అవసరం

### రాష్ట్ర సాంఘిక, సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి





(షణ్ముఖ వెలుగు, మద్దిపూడి, ఏప్రిల్ 18)

గ్రామాల్లో మెరుగైన పారిశుధ్య నిర్వహణకు ప్రభుత్వం తోపాటు ప్రజల సహకారం కూడా అవసరమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి పేర్కొన్నారు. శనివారం మండలంలోని కెల్లంపల్లి గ్రామంలో జరిగిన స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి రాజాబాబు, కందుకూరు సబ్ కలెక్టర్ హిమవంశి, అధికారులతో కలిసి పాల్గొని గ్రామంలో పారిశుధ్య నిర్వహణను పరిశీలించి, ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి స్వామి మాట్లాడుతూ ప్రజలందరూ గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పంచాయతీ కార్మికులతో పాటు ప్రజల సహకారం ఉంటే ఇది సాధ్యమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టి ప్రతి నెల 3 వ శనివారం ఈ కార్యక్రమంలో అధికారులతోపాటు ప్రజాప్రతినిధులు పాల్గొనాలని ఆదేశించారని దాని ద్వారా గ్రామాలు పరిశుభ్రంగా అవుతున్నాయని చెప్పారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ప్రజలు వ్యాధుల బారిన పడకుండా ఉంటారని చెప్పారు. మద్దిపూడి మండలం జిల్లా లో పరిశుభ్రత లో కొంచం వెనకబడి ఉందని, ఈ మండలం పై ప్రత్యేక శ్రద్ధ వహించి మెరుగుపడేల ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. కెల్లంపల్లి, రాజుపాలెం, గుండ్లసముద్రం , కొస్టాలపల్లి, గ్రామాలలో తిరిగి పారిశుధ్య,రోడ్లు, అంగన్వాడీ కేంద్రాల పరిస్థితులు తెలుసుకున్నారని, వాటిని మెరుగుపరచడానికి తగు చర్యలు తీసుకుంటామన్నారు. (తరువాయి 4లో...)

## పోలీస్ స్టేషన్లలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమం





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 18)

ప్రతి నెల మూడో శనివారం పర్యావరణ పరిరక్షణ కోసం, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంను ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు ఎఆర్ డిఎస్పీ ఆర్ శ్రీనివాసరావు జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులు, సిబ్బంది ఆయా పోలీస్ స్టేషన్లలో "క్లీన్ అండ్ గ్రీన్" కార్యక్రమం నిర్వహించారు. ఎఆర్ డిఎస్పీ ఆర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ మన చుట్టుపక్కల పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే ఆహ్లాదకరమైన, ప్రశాంతమైన వాతావరణం నెలకొంటుందన్నారు. అందువలన మనసు ప్రశాంతతతో కూడి ఆరోగ్యకర వాతావరణంలో, క్రమశిక్షణగా విధులు నిర్వర్తించవచ్చన్నారు. మన చుట్టూ ఉండే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం మన బాధ్యత అని అన్నారు. నీరు జీవానికి అత్యంత ముఖ్యమైన వనరని, ప్రతి చుక్కను వృథా కాకుండా మితంగా వినియోగించాలన్నారు. చెట్లు నాటడం ద్వారా నీటి నిల్వలు పెరుగుతాయని తెలిపారు. నీరు లేకపోతే జీవం అసాధ్యమన్నారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచే విధంగా ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. స్వచ్ఛత, శుభ్రత కార్యక్రమాలు చేపట్టి ప్రతిజ్ఞ చేశారు.

## కృష్ణాపురం అంగన్‌వాడి కేంద్రంలో 8వ పోషణ పక్వాడ పక్షోత్సవాలు



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, ఏప్రిల్ 18)

కనిగిరి మండలం కృష్ణాపురం అంగనవాడి కేంద్రంలో 8వ పోషణ పక్వాడ పక్షోత్సవాలు



ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎంవిఎస్ పార్వతి ఆధ్వర్యంలో జరిగినవి. పార్వతి మాట్లాడుతూ మొదటి 1000 రోజులు స్వర్ణమ దశ అంశంలోని "సుపోషిత జనని స్వస్థ శిశువు" ద్వారా ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడుతుందని, పోషక పదార్థాలను తీసుకుంటూ ఉత్తేజంగా, ఆహ్లాదంగా గర్భవతులు ఉన్నప్పుడే ఇది సాధ్యమవుతుందని, గర్భవతులు, బాలింతలు తీసుకోవలసిన పౌష్టికాహారం గురించి, అంగన్వాడీ కేంద్రంలో సరఫరా చేసే పౌష్టికాహారం లోని పోషకాలను గురించి, రుచి కోసం ప్యాకెట్ ఫుడ్ కు దగ్గర అయితే కలిగే అనారోగ్యాలను గురించి, సాంప్రదాయ ఆహారాన్ని తీసుకోవడం వల్ల కలిగే లాభాలను గూర్చి వివరించారు. కూల్ డ్రింక్స్ తాగవద్దని, సహజ పానీయాలను మాత్రమే తాగాలని, మార్కెట్లోకి పురుషులు వెళ్లి ఆహార పదార్థాలను కొనేటప్పుడు "జీరో ప్రాసెస్" ఆహార పదార్థాలను ఎంపిక చేసుకోవాలన్నారు. గడువు తేదీ చూసి కొనుగోలు చేయాలని గర్భిణీలు, బాలింతలు, తల్లిదండ్రులకు అవగాహన కలిగించారు. తదుపరి గ్రామంలో పోషణ పక్వాడ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో స్కూల్ టీచర్ ఏ మాధవి, ఆశ వర్కర్ సౌభాగ్యం, అంగన్వాడీ కార్యకర్తలు రాజేశ్వరి, శైలజ, విజయ్ కుమారి, రాధ, భాగ్యలక్ష్మి, కుమారి, బాలమ్మ, హెల్పర్ సింధూజ, గ్రామంలో గర్భవతులు, బాలింతలు, తల్లిదండ్రులు, పిల్లలు పాల్గొన్నారు.

# పారిశుధ్య నిర్వహణకు ప్రజల సహకారం అవసరం





శుక్రవారం పల్లె నిద్ర కార్యక్రమం గుండ్లసముద్రం గ్రామంలో నిర్వహించడం శుభపరిణామమని చెప్పారు. పల్లె నిద్ర కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ గారితో పాటు అన్నీ శాఖల జిల్లా ఉన్నత అధికారులందరూ ఈ గ్రామానికి వచ్చి ప్రజల సమస్యలు తెలుసుకుని వాటిని వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకున్నారన్నారు. ఇంకా జటిలమైన సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తారని మంత్రి చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం జల ధార - జల హారతి కార్యక్రమం ద్వారా నీటి సంరక్షణ, భూ గర్భ జలాలను పెంచడం, జల వనరుల ఆవశ్యకత, వినియోగం వంటి అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించడం జరుగుచున్నదన్నారు. చెరువులలో పూడికతీత వంటివి చేసి నీటి నిల్వ ఉంచేలా చర్యలు చేపడుతున్నట్లు మంత్రి తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజా సంక్షేమమే ద్యేయంగా పని చేస్తున్నామన్నారు. జిల్లా కలెక్టర్ రాజాబాబు మాట్లాడుతూ ప్రవర్తన మార్పుతోనే పారిశుధ్యం మెరుగవుతుందని చెప్పారు. పూర్తిగా పారిశుధ్య కార్మికుల పైనే బాధ్యత మోపకుండా ప్రజలు కూడా బాధ్యతగా ప్రవర్తించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ దిశగా ఇప్పటివరకు అవగాహన కల్పించామన్నారు. ప్రతి కుటుంబం తమ ఇంటిలోని తడి చెత్తను, పొడి చెత్తను వేరు చేసి పారిశుద్ధ్య కార్మికులకు ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణలో ప్రజలందరూ ఒక ఉద్యమ స్ఫూర్తితో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ' మన ఊరు - మన బాధ్యత ' గా ప్రజలందరూ ముందుకు రావాలని కలెక్టర్ కోరారు. మెరుగైన పారిశుధ్యం ద్వారా ప్రజలకు ఆత్మగౌరవం లభిస్తుందన్నారు. గ్రామంలో రోడ్లు, డ్రైనేజీలు, పారిశుద్ధ్యము, పాఠశాల నిర్వహణకు సంబంధించిన సమస్యలను స్థానికులు తమ దృష్టికి తీసుకువచ్చినట్లు చెప్పారు. వాటిని త్వరగా పరిష్కరిస్తామని ఆయన ప్రకటించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులందరికీ అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. నీటిని దైవంగా భావించాలని కలెక్టర్ సూచించారు. భూగర్భ నీటిమట్టాన్ని పెంచుకోవటం, నీటి వనరులను పునరుద్ధరించుకోవటం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం




ప్రతిష్టాత్మకంగా ' జలధార - జలహారతి' కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. నీటి సంఘాలతో పాటు ప్రజలు కూడా ఈ కార్యక్రమంలో చురుకైన పాత్ర పోషించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ప్రజలచే స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. తొలుత జలధార, జల హారతి, సాగు నీటి సంఘాల భాద్యత కార్యక్రమంలో భాగంగా జిల్లా నీటి యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో కెల్లంపల్లిలోని ఊట చెరువు పుడిక పనులను మంత్రి స్వామి, జిల్లా కలెక్టర్ పి రాజాబాబు పరిశీలించి, పనిచేస్తున్న కూలీలతో మాట్లాడి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న జల సంరక్షణ కార్యక్రమాల ఆవశ్యకతను, ముఖ్య ఉద్దేశ్యంను వివరించడం జరిగింది. అంతకముందు గుండ్లసముద్రంలో రక్షిత మంచినీటి ట్యాంక్‌ను సందర్శించి వాటర్ టెస్టింగ్ విధానాన్ని మంత్రి, జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమాలల్లో ప్రత్యేక అధికారి కళావతి, జడ్పీ సీఈవో చిరంజీవి, డ్వామా పి డి జోసఫ్ కుమార్, డిపిఓ వెంకటేశ్వరరావు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ నాగేశ్వరరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఇతర అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎంపీ డాక్టర్ కోటిరెడ్డి హత్య కేసులో వీడిన మిస్టరీ




పోలీసులు మృతుని అన్న శ్రీనివాస్ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి లోతుగా దర్యాప్తు చేపట్టారు. భార్య చెప్పిన కట్టు కథకి పోలీసుల విచారణకు పొంతన లేకపోవడంతో పోలీసులు తమదైన శైలిలో విచారించి ఎట్టకేలకు అసలు దోషులను గుర్తించి పట్టుకున్నారు. ఈ సందర్భంగా శనివారం దర్శి డిఎస్పి బాల మురళీకృష్ణ కేసు వివరాలను మీడియాకు వెల్లడించారు. గ్రామంలో సిసి ఫుటేజ్ లను నిక్షిప్తంగా పరిశీలించినట్లు చెప్పారు. ఎవరైనా దుండగులు వైద్యం కోసం వచ్చి తలుపు తెరవగానే దాడి చేస్తే దాని తీరు వేరుగా ఉంటుందని, దెబ్బ తగిలే భాగం, రక్తం చిందిన విధానం తమకు అనుమానం కలిగించిందని పేర్కొన్నారు. మృతదేహాన్ని బట్టి చూస్తే నిద్రపోతున్న వ్యక్తిపై దాడి చేసినట్టుగా ఉందని నిర్ధారించి ఆ కోణంలో దర్యాప్తు చేపట్టినట్లు డి.ఎస్.పి బాల మురళీకృష్ణ తెలియజేశారు. తమ ఎస్పీ హర్షవర్ధన్ రాజు సూచనల మేరకు కేసును మరింత లోతుగా దర్యాప్తు చేసి అసలు నిందితులు భార్య ఆదిలక్ష్మి, చిన్న కూతురు ప్రగతి వారికి సహకరించిన మరో వ్యక్తి ప్రసంగిగా నిర్ధారణకు వచ్చినట్లు పేర్కొన్నారు. వీరిని సింగరకొండ లోని రెడ్డి సత్రం వద్ద అరెస్టు చేసినట్లు డిఎస్పీ చెప్పారు. హత్యకు గల కారణాలు గురించి మృతుని భార్య ఆదిలక్ష్మిని విచారణ చేయగా, తన భర్త నిరంతరం శారీరకంగా, మానసికంగా వేధింపులకు గురి చేసే వాడని, నీవు చచ్చిపో నేను మరో పెళ్లి చేసుకుంటాను అని వేధించేవాడని తెలిపినట్లు పేర్కొన్నారు. తన కూతురు ప్రగతి కూడా అమ్మను వేధించదు వద్దని చెప్పినా అతను వినేవాడు కాదని తన కూతుర్ని కూడా రావద్దు అని దుర్భాషలాడాడని నిందితురాలు చెప్పినట్లు ఆయన తెలియజేశారు. ఈ క్రమంలో అతను అమ్మవారి మాలవేశాడని మాల తీసిన తర్వాత తనను బ్రతకనివ్వడనే అనుమానంతో 50 నిద్ర మాత్రలు తెప్పించి పాయసంలో కలిపి ఇచ్చిన తర్వాత అతను నిద్రలోకి జారుకోగానే రోకల బండతో హత్య చేసినట్లు భార్య ఒప్పుకుందని డిఎస్పీ స్పష్టం చేశారు. ఈ హత్యకు ఆమె కూతురు ప్రగతి, అదే గ్రామానికి చెందిన వేల్పుల ప్రసంగి సహకరించినట్లు తెలియజేశారు. వీరి వద్ద నుంచి మూడు సెల్ ఫోన్లు, ఒక ద్విచక్ర వాహనం, రోకలి బండ స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. నిందితులను న్యాయస్థానంలో హాజరపరిచి శిక్ష పడలే చేస్తామని డిఎస్పి బాల మురళీకృష్ణ తెలియజేశారు. ఈ హత్య కేసును తక్కువ సమయంలో చేదించిన సీఐ సుబ్బరాజు, పోలీస్ సిబ్బందిని ఎస్పీ హర్షవర్ధన్ రాజు అభినందించినట్లు తెలిపారు.

# శుభ్రతతో పాటు జల సంరక్షణే ధ్యేయంగా ముందుకు సాగాలి






## రోడ్డు ప్రమాద రహిత జిల్లాగా మార్చేందుకు సంబంధిత శాఖలు పనిచేయాలి



గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాల మేరకు ఇల్యూమినేషన్స్, సీసీటీవీలు పకడ్బందీగా ఏర్పాటు చేశామన్నారు. ఎన్ఫోర్స్మెంటు పైనా మరింత దృష్టి సారించడం వలన జిల్లాలో రోడ్డు ప్రమాద మరణాలు 21 శాతం తగ్గాయన్నారు. ప్రమాదాలు కూడా గణనీయంగా తగ్గినట్లు చెప్పారు. ఇందుకు సంబంధించిన వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఎస్పీ వివరించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ బి. చిన ఓబులేసు, కందుకూరు సబ్ కలెక్టర్ డి హిమవంశీ, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పారిశుధ్యం, తాగునీటి పథకాల నిర్వహణ పై ప్రత్యేక దృష్టి సారించాలి






# స్వర్ణాంధ్ర - స్వచ్ఛఆంధ్ర కార్యక్రమంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు





**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఏప్రిల్ 18)**

కందుకూరు మున్సిపాలిటీకి తాగునీటిని అందించే రామతీర్థం సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ను అధికారులు, నేతలతో కలిసి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పరిశీలించారు. పంప్ హౌస్ కు వెళ్లి, నీటిని ఫిల్టర్ చేసే విధానాన్ని గమనించారు. సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ చుట్టూ వాతావరణన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు జమ్ము, ఇతర వ్యర్ధాలు తొలగిస్తున్న పనులను ఎమ్మెల్యే నాగేశ్వరరావు పరిశీలించారు. ఈ సందర్భంగా, అధికారులు నేతలతో కలిసి స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేశారు. పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడం మరియు పర్యావరణ నిర్మాణమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని ఎమ్మెల్యే నాగేశ్వరరావు తెలిపారు. భూగర్భ జలాలను పెంచడం, నీటివనరులను సద్వినియోగం చేసుకోవడంపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. అలాగే చెరువులు, కుంటలకు నీరు వచ్చే కాలువలలో గుర్రపుడెక్క, చెత్త తొలగించే కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. గుర్రపు డెక్క వృధాగా పారేయకుండా, దాంతో సేంద్రియ ఎరువులు, ఇతర ఉపయోగకరమైన వస్తువులు తయారు చేసుకునే విధానాన్ని ప్రజలకు వివరించాలని ఎమ్మెల్యే నాగేశ్వరరావు అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అనూష, డిఈ గణపతి, పట్టణ టిడిపి అధ్యక్షుడు మల్లేశ్వరరావు, నెల్లూరు పార్లమెంటు ఉపాధ్యక్షులు ఉన్నం వీరాస్వామి, ఏపీఈడబ్ల్యుఐడీ కార్పొరేషన్ డైరెక్టర్ పోకూరి రాంబాబు, రాష్ట్ర ముస్లిం మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, నెల్లూరు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ రూబీ, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు అల్లం వెంకటేశ్వర్లు, ఉప్పుటూరి శ్రీను, నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షుడు షేక్ మున్నా, క్లస్టర్ ఇంచార్జ్ వడ్డెళ్ళ రవిచంద్ర, పార్టీ నేతలు కూనం నరేంద్ర, ముచ్చు వేణు, పువ్వాడి కోటయ్య, చుండూరి శ్రీను, రాయపాటి శ్రీను, యర్రా ముసలయ్య, పువ్వాడ మురళి, గడ్డం మాలకొండయ్య, భవనాసి వెంకటేశ్వర్లు, గుర్రం మధు, నియోజవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు కల్లూరి శైలజ, నియోజకవర్గ తెలుగు ప్రొఫెషనల్ వింగ్ అధ్యక్షురాలు పువ్వాడి మౌనిక, పార్వతి, అశ్విని, నల్లూరి సూర్యనారాయణ, నాదెండ్ల మధు, షేక్ కాలేశా, మమ్ముషా, ఫణీంద్ర, తదితరులు పాల్గొన్నారు.







---

## వేసవిలో నీటి ఎద్దడి తల్లెత్తుకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

**ఆర్డీఓకు వినతిపత్రం అందజేసిన మాజీ మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్**

**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, ఏప్రిల్ 18)**

వేసవిలో నీటి ఎద్దడి లేకుండా పట్టణ ప్రజలకు సమృద్ధిగా నీటిని అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కనిగిరి ఆర్డీఓ



వెంకట శివ రామిరెడ్డి ని కనిగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ కోరారు. కనిగిరి రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో శనివారం రెవిన్యూ డివిజనల్ అధికారి వెంకట శివ రామిరెడ్డికి మాజీ మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ వినతి పత్రం అందజేశారు. వినతిపత్రంలో కనిగిరి పట్టణంలోని కొత్తూరు ఆంజనేయ స్వామి గుడి వద్ద మున్సిపాలిటీ బోరు ద్వారా కనిగిరి పట్టణంలోని దాదాపు 5 లేదా 6 వార్డులకు పైపులైన్ ద్వారా నీరు సరఫరా జరిగేది. సదరు బోరు హైవే రోడ్డు నిర్మాణం ద్వారా ఉపయోగంలో పడిపోయినది. సదరు బోరు స్థానములో అక్కడ మరొక నూతన బోరు వేసి 5 లేదా 6 వార్డులకు సరిపడు నీటిని అందించాలని,డ్రైవర్స్ కాలనీలో గతంలో బోరువేయాగ సదరు బోర్ ధరులు విరిగిపోయి ఆ ప్రాంతంలో నీటి ఎద్దడికి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.అలాగే మాచవరం ఆరవ వార్డు బీసీ కాలనీ నందు బోరు ద్వారా నీరు సరిపోక అక్కడ వెనుకబడిన తరగతులు ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. వెంటనే ఆ ప్రాంతంలో మరియొక నూతన బోరు వేయించి ఆ ప్రాంత ప్రజలకు నీటి ఎద్దడి లేకుండా చూడాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. కనిగిరి మున్సిపాలిటీ పరిధిలో నీటి ఎద్దడి లేకుండా చూడాల్సిన ఆవశ్యకత అధికారులకు ఉందని ఆయన కోరగా ఆర్డీవో సానుకూలంగా స్పందించి నీటి ఎద్దడి లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోనున్నట్లు ఆయన తెలిపారు.

## మార్కాపురం జిల్లా నడి బొడ్డున ప్లాట్లు కొనుగోలు చేసిన బాధితుల ఆందోళన

**ఆక్రమణదారులను అదుపులోకి తీసుకున్న పోలీసులు**

**అక్రమదారుల పై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితులు ఆందోళన**




**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, ఏప్రిల్ 18)**

మార్కాపురం జిల్లా కలెక్టరేట్ సమీపంలోని పోలేరమ్మ గుడి వద్ద గల సర్వే నెం.1 లోని 240 ప్లాట్లలో రాళ్లు తీసివేసి చదును చేసిన కబ్జా దారులను పట్టుకొని బాధితులు నిలదీశారు. భూకబ్జాదారుని నిలదీయగా పొంతన లేని సమాధానాలు చెప్పడంతో స్థానిక యంఆర్ఓ కార్యాలయం వద్దకు రోడ్డు పై నడిపిస్తూ తీసుకువెళ్ళారు. బాంబులు వేస్తామని బాధితులను సదరు భూ ఆక్రమణదారుడు బెదిరించాడని బాధితులు తెలిపారు. సుమారు రూ.20 కోట్ల విలువ గల 11 ఎకరాల భూమిని ఆక్రమించే ప్రయత్నం చేసిన మాయగాళ్లు నకిలీ పత్రాలు సృష్టించి భూములను కాజేసే ప్రయత్నం చేస్తున్నారని తహశీల్దార్‌కు వివరించారు. పోలీసులు రంగ ప్రవేశం చేసి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. సదరు విషయం పై రూరల్ స్టేషన్‌లో బాధితులు ఫిర్యాదు చేయగా బాధితులను ఉద్దేశించి రూరల్ ఎస్ఐ వి వేమన మాట్లాడుతూ చట్టాన్ని మీ చేతుల్లోకి తీసుకోవద్దని హెచ్చరించారు. ఆక్రమణదారులైన గుడిచర్ల గ్రామానికి చెందిన ఉమామహేశ్వరరావు, ఎర్ర వెంకటరామిరెడ్డి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. బాధితులకు తగిన న్యాయం చేస్తామని పోలీసులు తెలిపారు.

## జలధార-జలహారతి అవగాహన కార్యక్రమం

**(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, ఏప్రిల్ 18)**

ఆంధ్రప్రదేశ్‌లో భూగర్భ జలాలను పెంపొందించడం, నీటి సంరక్షణపై అవగాహన కల్పించడం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం జలధార-జలహారతి కార్యక్రమంలో భాగంగా శనివారం చిన్నగంజాం గ్రామంలో ఎంపిడిఓ కె ధనలక్ష్మి అధ్వర్యంలో జలధార-జలహారతి అవగాహన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు అబ్దుల్ కలాం ఆజాద్, తుమ్మలపెంట జయరావు మోటుమర్రి రామసుబ్బారావు, షేక్ బాజీ, షేక్ జిలాని పాల్గొని జలధార-జలహారతి కార్యక్రమంలో భాగంగా 100 రోజుల యాక్షన్ ప్లాన్‌తో జల వనరులను బలోపేతం చేయడం, ప్రతి నీటి చుక్కను సద్వినియోగం చేసుకోవడంతో ఎపిడిఓ కె ధనలక్ష్మితో చర్చించినారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కే ధనలక్ష్మి, సెక్రటరీ అబ్దుల్ కలాం ఆజాద్, తుమ్మలపెంట జయరావు, మోటుమర్రి రామసుబ్బారావు, షేక్ బాజీ, షేక్ జిలాని, తదితరులు పాల్గొన్నారు.



## విపక్షాల అసలు స్వరూపం బయటపడింది

**మహిళా ద్రోహులు ఎవరో తేలిపోయింది**

**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, ఏప్రిల్ 18)**



నారీ శక్తికి పెద్దపీట వేస్తూ, దేశాభివృద్ధిలో మహిళలను భాగస్వాములను చేయాలన్న ప్రధాని నరేంద్ర మోదీ దృఢ సంకల్పానికి విపక్షాలు మరోసారి అడ్డుపడ్డాయి. లోక్‌సభలో 'మహిళా రిజర్వేషన్ సవరణ బిల్లు'ను వ్యతిరేకించడం ద్వారా తమ మహిళా వ్యతిరేక వైఖరిని ప్రతిపక్షాలు మరోసారి బహిర్గతం చేసుకున్నాయి. బయట మహిళా సాధికారత గురించి గొప్పలు చెప్పే పార్టీలు, పార్లమెంట్ సాక్షిగా మహిళా హక్కులను కాలరాయడం వారి ద్వంద్వ నీతికి నిదర్శనం. కోట్లాది మంది భారతీయ మహిళల కలలను చిదిమేస్తూ, కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం ఈ చారిత్రక బిల్లును వ్యతిరేకించడం క్షమించరాని నేరం. మహిళా సాధికారత దిశగా సాగుతున్న ఈ మహా యజ్ఞాన్ని ఎన్ని శక్తులు అడ్డుకున్నా, ప్రధాని మోదీ గారి నాయకత్వంలో మహిళలకు వారి హక్కులు దక్కే వరకు మా పోరాటం ఆగదు అన్నారు.

## ఎమ్మెల్యే కందులను సన్మానించిన టిడిపి రాష్ట్ర కార్యదర్శి మీగడ ఓబుల్ రెడ్డి



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, ఏప్రిల్ 18)**

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డిని మార్కాపురంలోని పార్టీ కార్యాలయం నందు శనివారం నూతనంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్రకార్యదర్శిగా నియమితులైన మీగడ ఓబుల్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఓబుల్‌రెడ్డి మాట్లాడుతూ తనకు ఈ పదవి రావడానికి కృషి చేసిన మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మర్రిపూడి ఎంపీపీ వాకా వెంకటరెడ్డి, షేక్ మౌలాలి, షేక్ షబీర్, వీరిశెట్టి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## వేసవి సెలవుల్లో పిల్లల పట్ల అప్రమత్తంగా ఉండండి

**వేసవి సరదాలతో ప్రాణాలమీదకు తెచ్చుకొకండి**

**చెరువులు, కాలువలు, బావులు వద్దకు**

**చిన్నారులను వెళ్ళనీయకండి**

**పొదిలి సి ఐ రాజేష్ కుమార్**




**(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఏప్రిల్ 18)**

పరీక్షలు ముగిసి వేసవి సెలవులు సమీపిస్తున్నందున చిన్నారుల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తమంగా ఉండాలని పొదిలి సి ఐ రాజేష్ కుమార్ హెచ్చరించారు. కాలువలు, కుంటలు, బావులు, చెరువుల వద్దకు ఈత రాకుండా వెళ్ళద్దని, తప్పనిసరిగా ఈత వచ్చిన వారు ప్రక్కన ఉంటేనే తగిన జాగ్రత్తలు తీసుకొని వెళ్ళలని సూచించారు. ముఖ్యంగా తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండి పిల్లల పై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. ఇటీవల పలు ప్రాంతాలలో ఈతకు వెళ్ళి ప్రమాదకర పరిస్థితులలో మృత్యువాత పడ్డ సంఘటనలు నెలకొన్నాయన్నారు.

కావున తగిన జాగ్రత్తలు తీసుకొవాలని సూచించారు. ఏదైన అత్యవసర పరిస్థితి మరేదైన ప్రమాదం సంభవిస్తే వెంటనే డయిల్ 112 గాని దగ్గరలోని పోలీస్ స్టేషన్‌కు గాని సమాచారం అందించాలని కోరారు. చిన్నారులకు తల్లిదండ్రులు తగిన అవగాహన కలిగించాల్సాన అవసరం ఎంతైన ఉందన్నారు. సర్కిల్ పరిధిలోని పోలీస్ స్టేషన్లకు ఈ విషయమై అప్రమత్తంగా ఉండాలని ఆదేశించినట్లు తెలిపారు.

## డ్వాక్రా వ్యవస్థ సీఎం చంద్రబాబు మానస పుత్రిక

డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేసి సీఎం చంద్రబాబు మహిళలకు ఆర్థిక భరోసా కల్పించారు

రాష్ట్రంలో 25 వేల మంది వీవోఏలకు స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేస్తున్నాం

మహిళల్ని ఆర్థికంగా బలోపేతం చేసి పారిశ్రామికవేత్తలుగా తయారు చేయాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యం

మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

వీవోఏలకు 5జీ స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేసిన మంత్రి డాక్టర్ స్వామి








(షణ్ముఖ వెలుగు, కొండపి, ఏప్రిల్ 18)

డ్వాక్రా వ్యవస్థ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మానస పుత్రిక అని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. శనివారం కొండపిలో సెర్ప్ ఆధ్వర్యంలో వీవోఏలకు 5జీ స్మార్ట్ ఫోన్లను మంత్రి స్వామి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్వాక్రా సంఘాలు సీఎం చంద్రబాబు నాయుడి మానస పుత్రిక అన్నారు. నాడు సీఎంగా చంద్రబాబు నాయుడు డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేసి మహిళలకు ఆర్థిక భరోసా కల్పించారని అన్నారు. పొదుపు సొమ్ము చెల్లింపుల్లో ఎటువంటి అవినీతికి ఆస్కారం లేకుండా పారదర్శకత కోసమే 5జీ టెక్నాలజీని తీసుకొచ్చామన్నారు. రాష్ట్రంలో 25 వేల మంది వీవోఏలకు స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. డ్వాక్రా మహిళలకు సులభతరంగా ఉండేందుకు ఈ నారీ, మన డబ్బులు మన లెక్కలు యాప్ లు తీసుకొచ్చామని తెలిపారు. మహిళలని ఆర్థికంగా బలోపేతం చేసి పారిశ్రామికవేత్తలుగా తయారు చేయాలన్న లక్ష్యంతో సీఎం చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారన్నారు.

## కనిగిరి డిపోలో జలధార-జలహారతి కార్యక్రమం



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, ఏప్రిల్ 18)

ప్రతీ నెలా మూడో శనివారం నిర్వహించే స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ నెల "జలధార--జలహారతి " కార్యక్రమాన్ని శనివారం కనిగిరి మున్సిపాలిటీలోని కనిగిరి ఆర్‌టీసీ డిపోలో డిపో మేనేజర్ మహమ్మద్ సయనా బేగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మహమ్మద్ సయనా బేగం మాట్లాడుతూ, నీటి సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. భవిష్యత్ తరాలకు నీటి కొరత రాకుండా ఉండాలంటే ఇప్పటి నుంచే నీటి వినియోగంపై జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వర్షపు నీటి సంరక్షణ, నీటి వృథా నివారణపై ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు.స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర, స్వచ్ఛ సర్వేక్షన్ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.అనంతరం నీటి సంరక్షణపై స్వచ్ఛత పై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డిపో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బివి రావు, గుడ్ హెల్ప్, ఎన్‌జిఓ ప్రతినిధి రమేష్ బాబు, ఉద్యోగ సంఘాల నాయకులు, డిపో సిబ్బంది, ప్రయాణికులు, తదితరులు పాల్గొన్నారు.

## రేపు వీరబ్రహ్మేంద్రస్వామి దీక్ష స్వాములు అగ్నిగుండ కార్యక్రమం

(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, ఏప్రిల్ 18)

సోమవారం రాజుబంగారుపాలెం శ్రీ పోలేరమ్మ తల్లి చెట్టు వద్ద సోమవారం కె సుబ్బారెడ్డి, వెంకటనారయణ గురుస్వాములు ఆధ్వర్యంలో శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి దీక్ష స్వాములు అగ్ని గుండ కార్యక్రమం నిర్వహించనున్నట్లు అగ్నిగుండ నిర్వహక కమిటీ సభ్యులు తెలిపారు. అగ్నిగుండ కార్యక్రమం సందర్భంగా విద్యుత్ వెలుగులతో,భజన కార్యక్రమంతోపాటు కోలాటం వంటీ గొప్ప సంస్కృతిక కార్యక్రమలు నిర్వహిస్తూన్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

# సంతానోత్పత్తి పై అవగాహన పెంచడానికి ఒంగోలు చేరుకున్న ఓయాసిస్ జనని యాత్ర

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 18)




ఈ దేశవ్యాప్త ఉద్యమం నిపుణుల సలహాలను, ఉచితసంతానోత్పత్తి పరీక్షలను, సైన్స్ ఆధారితమార్గదర్శకాలను నేరుగా ప్రజలవద్దకే తీసుకువస్తోంది. సంతానోత్పత్తి వైద్య విభాగంలో భారతదేశపు నమ్మకమైన సంస్థ అయిన ఓయాసిస్ ఫెర్టిలిటీ, గత 5 నెలల కాలంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, ఒడిశా, ఛత్తీస్ గఢ్, జార్ఖండ్ రాష్ట్రాల్లో తన పర్యటనను విజయవంతంగా పూర్తి చేసుకుంది. ఇప్పుడు దేశవ్యాప్త సంతానోత్పత్తి అవగాహన ఉద్యమం ఓయాసిస్ జనని యాత్రను కొనసాగిస్తూ ఆంధ్రప్రదేశ్ లోని శనివారం ఒంగోలు చేరుకుంది. దీని ద్వారా 1,2,3 నగరాల్లోని ప్రజలకు సంతానోత్పత్తిపై అవగాహన, నిపుణుల మార్గదర్శకత్వం, ప్రాథమిక స్క్రీనింగ్ పరీక్షలను నేరుగా ఆయా ప్రాంతాల్లోనే అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా పెట్టుకుంది. దీని ద్వారా సంతానలేమి సమస్యలపై అవగాహన కల్పించడమే కాకుండా దంపతులకు అవసరమైన వైద్య సహాయాన్ని అందించనుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ ఎం కమల సుభాష్, ఎంఎస్, ఒబెట్రిక్స్, గైనకాలజీ, 2026 కాన్ఫరెన్స్ చైర్మన్, ఒంగోలు, డాక్టర్ శ్రీదేవి, ఎంఎస్, ఒబెట్రిక్స్, గైనకాలజీ, ప్రొఫెసర్ ఆఫ్ గైనకాలజీ, మెడికల్ కాలేజ్, ఒంగోలు హాజరయ్యారు. డాక్టర్ ఎం కమల సుభాష్, డాక్టర్ శ్రీదేవి ఈ సందర్భంగా మాట్లాడుతూ అవసరమైన సంతానోత్పత్తి ఆరోగ్య విద్యను కుటుంబాలకు మరింత దగ్గర చేయడంలో, సమాజంలో ఆరోగ్య అవగాహనను బలోపేతం చేయడంలో ఓయాసిస్ ఫెర్టిలిటీ చేస్తున్న కృషిని వారు ఈ సందర్భంగా అభినందించారు. దీని ద్వారా ఎంతో మందికి మేలు జరుగుతుందని వారు పేర్కొన్నారు. జీవనశైలి మార్పులు, ఆలస్యంగా సంతానం కోసం ప్రయత్నించడం, శాస్త్రీయ పరిజ్ఞానం లేకపోవడం వల్ల సంతానలేమి సవాళ్లు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో, ఓయాసిస్ జనని యాత్ర బస్సు ద్వారా ఉచిత సంతానోత్పత్తి సంప్రదింపులు, ఉచిత ఏఎంహెచ్, హిమోగ్లోబిన్ పరీక్షలు, ఉచిత వీర్య కణాల విశ్లేషణ వంటి సేవలను అందిస్తున్నారు. సురక్షితమైన, పరిశుభ్రమైన నమూనా సేకరణ జోన్ల ద్వారా దంపతులకు ప్రాథమిక దశలోనే కచ్చితమైన, సానుభూతితో కూడిన మార్గదర్శకత్వాన్ని ఈ యాత్ర ని ర్ధారిస్తోంది. ఒంగోలు నుండి ఈ ఓయాసిస్ జనని యాత్ర రాబోయే రోజుల్లో తిరుపతి, ఇతర ప్రాంతాలకు తరలనుంది. తద్వారా మరిన్ని ప్రాంతాల్లోని ప్రజలకు ఈ అవగాహనను, ప్రాథమిక స్క్రీనింగ్ మద్దతును చేరవేసి వారిలో భరోసాను కల్పించనుంది. ఓయాసిస్ ఫెర్టిలిటీ మెడికల్ డైరెక్టర్, కో ఫౌండర్ డాక్టర్ దుర్గా జి రావు మాట్లాడుతూ సంతానోత్పత్తి విజ్ఞానం నిరంతరం అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో, ఓయాసిస్ జనని యాత్ర అత్యాధునిక, సాక్ష్యాధారిత సంతానోత్పత్తి సంరక్షణ సమాచారాన్ని సమాజంలోని అట్టడుగు వర్గాలకు చేరువ చేస్తోంది. ఇప్పటికే ఈ యాత్ర దేశవ్యాప్తంగా వందలాది మందిని చేరుకుంది. ప్రస్తుతం సంతానోత్పత్తి రేటు తగ్గుతున్న తరుణంలో, ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాలు కుటుంబాలకు మద్దతుగా ప్రగతిశీల చర్యలు చేపడుతున్నాయి. ముఖ్యంగా

దంపతులను రెండు లేదా ముగ్గురు పిల్లలను కనాలని ప్రోత్సహిస్తున్న ఈ సమయంలో, సకాలంలో అవగాహన కల్పించడం, సరైన వైద్య మార్గదర్శకత్వం అందుబాటులో ఉండటం మరింత ప్రాముఖ్యత సంతరించుకుంది. దంపతులకు ప్రాథమిక దశలోనే వైద్య మార్గదర్శకత్వాన్ని అందించడం ద్వారా, వారు తల్లిదండ్రులు కావాలనే తమ ప్రయాణాన్ని ప్రారంభించడానికి ఇది ఎంతగానో తోడ్పడుతుంది అని వివరించారు. ఓయాసిస్ ఫెర్టిలిటీ సీఈఓ పుష్కరాజ్ షెనాయ్ (పుష్కరాజ్ షేన్నయ్) మాట్లాడుతూ భారతదేశంలో సంతానోత్పత్తి రేటు తగ్గుతూనే ఉన్నందున అందుబాటులో ఉండే, సకాలంలో లభించే సంతానోత్పత్తి సంరక్షణ గతంలో కంటే ఇప్పుడు చాలా ముఖ్యం. ఓయాసిస్ జనని యాత్ర ద్వారా నిపుణుల కౌన్సెలింగ్, ప్రాథమిక రోగనిర్ధారణ పరీక్షలు, క్షేత్రస్థాయిలో సరైన మద్దతుతో గుడ్ హ్యాండ్స్ ఆఫ్ సైన్స్ ప్రభావాన్ని బలోపేతం చేస్తున్నాం. ఇప్పుడు మేము మా ప్రయాణాన్ని కొనసాగిస్తున్నాం. తద్వారా సంతానం కోరుకునే దంపతులు తమ తదుపరి అడుగుల గురించి సరైన అవగాహనతో నిర్ణయాలు "తీసుకోగలరు" అని పేర్కొన్నారు. ఓయాసిస్ ఫెర్టిలిటీ కన్సల్టెంట్ ఫెర్టిలిటీ ఎక్స్‌పర్ట్, క్లినికల్ హెడ్ డాక్టర్ దీపిక బొప్పన మాట్లాడుతూ మేము ఈ ఓయాసిస్ జనని యాత్రను ప్రారంభించి దాదాపు ఏడాది కావస్తోంది, దీనికి లభించిన స్పందన చాలా అద్భుతంగా ఉంది. దంపతులు సరైన మార్గదర్శకత్వానికి ఎంతగా ప్రాధాన్యత ఇస్తారో ఇది స్పష్టంగా తెలియజేస్తోంది. సంతానోత్పత్తి సమస్యలు, అందుబాటులో ఉన్న అత్యాధునిక చికిత్సల గురించి అవగాహన లేక ఇంకా ఇబ్బందులు పడుతున్న స్థానిక ప్రజలకు, సకాలంలో సమాచారం, సానుభూతితో కూడిన మద్దతును అందించాలని మేము ఆశిస్తున్నామని తెలిపారు.

ఒయాసిస్ ఫెర్టిలిటీ గురించి :

2009లో స్థాపించబడిన ఒయాసిస్ ఫెర్టిలిటీ, భారతదేశవ్యాప్తంగా 35కు పైగా కేంద్రాలతో ఒక ప్రముఖ పునరుత్పత్తి ఆరోగ్య సంరక్షణ ప్రదాతగా, శాస్త్రీయ నైపుణ్యం, నైతిక సంరక్షణపై ప్రత్యేకంగా దృష్టి సారించి పనిచేస్తుంది. అధిక ఐవిఎఫ్ విజయ శాతం, అధునాతన లేబరేటరీ వ్యవస్థలు, వ్యక్తిగత సంరక్షణ, సమగ్ర ఆరోగ్య మద్దతుతో ఒయాసిస్ ఫెర్టిలిటీ కేంద్రాలు ఐవిఎఫ్, ఐయుఐ, ఐసిఎస్ఐ, సిఎపిఎ (కాపా) ఐవిఎం, పిజిటి ఏ, సంతానోత్పత్తి సంరక్షణతో సహా పురుషులు, మహిళల కోసం విస్తృత శ్రేణి సంతాన సాఫల్య సేవలను అందిస్తున్నాయి.

## దేశంలో పెరుగుతున్న జిహాదిల ప్రణాళికాబద్ధమైన కుట్రలకు వ్యతిరేకంగా ర్యాలీ, ధర్నా

కలెక్టర్ ద్వారా రాష్ట్రపతికి వినతి పత్రం సమర్పణ

పెద్ద సంఖ్యలో పాల్గొన్న వీహెచ్పీ, బజరంగ్దళ్ కార్యకర్తలు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 18)

దేశంలో పెరుగుతున్న ముస్లింల జిహాది, వికృత మానసిక ప్రవృత్తి, అక్రమ ఆక్రమణలు , ప్రణాళిక బద్ధమైన కుట్రలకు వ్యతిరేకంగా విశ్వహిందూ పరిషత్ మరియు బజరంగ్దళ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. కేశవ స్వామి పేటలోని ప్రసన్న చెన్నకేశవ స్వామి దేవస్థానం వద్ద నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రకాశం భవనం వరకు జిహాదీల ఉన్మాద చేష్టలకు బలవుతున్న హిందూ ఆడబిడ్డల రక్షణకు చర్యలు తీసుకోవాలని నినాదాలు చేస్తూ... ర్యాలీ నిర్వహించారు. ప్రకాశం భవనం వద్ద గల అశోక స్థూపం వద్ద మానవహారంగా ఏర్పడి ఇటీవల టిసిఎస్ నాసిక్లో వెలుగు చూసిన లవ్ జిహాద్ ఘటనలు, హిందూ యువతులపై శారీరక వేధింపులు, బలవంతపు మతమార్పిడికి గురి చేస్తున్న ఘటనలు, ఢిల్లీ ఎర్రకోట పేలుళ్ల లో జిహాది భావనలు కలిగిన ముస్లిం వైద్యుల భాగస్వామ్యం, దేశంలో అటవీ భూములు, ప్రభుత్వ భూములు, రైల్వే శాఖ మరియు సైన్యానికి చెందిన రక్షిత భూములను ఆక్రమించడం తద్వారా జాతీయ భద్రతకు ముప్పువాటిల్లేలా చేస్తున్న జిహాదీ మూకలను అరికట్టాలని, ఆహారాన్ని కలుషితం చేయడం, ముస్లింలు తమ సంఖ్య ఎక్కువగా ఉన్నచోట హిందువులు గిరిజనులు అల్ప సంఖ్యాక కుటుంబాలను వేధింపులకు గురిచేస్తూ వారిని ఆయా ప్రదేశాల నుండి వలస వెళ్లేలా చేస్తున్నారని, ఇటువంటి దేశ వ్యతిరేక, రక్షణ, జాతీయ భద్రతకు సవాలుగా నిలుస్తున్న వారిని కఠినంగా శిక్షించాలని మరియు ప్రభుత్వ మరియు బహిరంగ భూముల్లో జరిగిన అక్రమ ఆక్రమణలను తొలగించాలని, బలవంతపు మత మార్పిడి వంటి చర్యలను అరికట్టాలని, కఠినమైన చట్టాల ఏర్పాటు కోరుతూ నినాదాలు చేశారు. అనంతరం పౌర సమాచార అధికారి రవిబాబు ద్వారా జిల్లా కలెక్టర్ రాజబాబు మరియు రాష్ట్రపతి ద్రౌపతి ముర్ముకు వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో బజరంగ్దళ్ సంయోజక్ తిమ్మిరి బాలకృష్ణ, జిల్లా కార్యదర్శి ఈమని బలరాం, సోమ సుబ్బారావు, బజరంగ్దళ్ రామకృష్ణ, ఇనమనమెళ్ళూరి సీతారామయ్య, పబ్బిశెట్టి శ్రీనివాసరావు, సాదు శ్రీనివాస గుప్తా, రామానుజ పెరుమాళ్, బోయపాటి రవి, పసుమర్తి వెంకటేశ్వర్లు, పబ్బిశెట్టి హరిబాబు, జంధ్యం రాధారమణ గుప్తా, ధనిశెట్టి రాము, సెగ్గెం శ్రీనివాసరావు, దేవ కుమారి, మక్కపాటి వెంకటేశ్వర్లు, సీతారామరాజు, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దారవీడు ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన సైదు బాబు





(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, ఏప్రిల్ 18)

పెద్దారవీడు మండలం నూతన ఎస్ఐగా సైదుబాబు శనివారం సాయంత్రం బాధ్యతలు చేపట్టారు. గత 20 నెలలుగా మార్కాపురం పట్టణ ఎస్ఐగా సైదు బాబు సమర్థవంతంగా విధులు నిర్వహించారాని ప్రజలు కొనియాడారు. అనంతరం సైదుబాబు మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పై ప్రత్యేక దృష్టి పెడతానని, అసాంఘిక కార్యక్రమాలకు చరమగీతం పాడుతానన్నారు. ఈ సందర్భంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ సైదుబాబుకు సిబ్బంది పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## ఓక్ బ్రిడ్జి స్కూల్ విద్యార్థుల ప్రతిభ

(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, ఏప్రిల్ 18)

ఆల్ ఇండియా స్థాయిలో జరిగిన సైనిక్, నవోదయ పోటీ పరీక్షలలో స్థానిక ఓక్ బ్రిడ్జి స్కూల్ కి చెందిన విద్యార్థులు అత్యున్నత ప్రతిభను కనబరిచి విజయం సాధించడం జరిగిందని పాఠశాల చైర్మన్ కొమ్మారెడ్డి చలమారెడ్డి తెలిపారు. నవోదయ ఎంట్రన్స్ పరీక్షలో గాజుల మెల్కి అభిషిత్(133వ ర్యాంక్), గాజుల మిల్కీ ఆశిష్ (201వ ర్యాంకు) సాధించడం జరిగిందని, అదేవిధంగా సైనిక స్కూల్ నందు గాజుల మిల్కీ అభిషిత్ విజయం సాధించడం జరిగిందని ఆయన తెలియజేశారు. అనంతరం విద్యార్థులను అభినందించి వారిచే కేక్ కట్ చేయించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ కొమ్మారెడ్డి లక్ష్మారెడ్డి మొదటగా విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసి భవిష్యత్తులో మరెన్నో ఉన్నత శిఖరాలు విద్యార్థులు అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. ప్రిన్సిపాల్ షేక్ ధర్యావలి మాట్లాడుతూ పాఠశాల స్థాపించిన మూడు సంవత్సరాల లో అత్యుత్తమ ఫలితాలను సాధించడంతోపాటు విద్యార్థులను పోటీ పరీక్షలకు సిద్ధం చేస్తూ ,అనేక పోటీ పరీక్షలలో ర్యాంకులను సాధిస్తున్న ఏకైక విద్యాసంస్థ ఓక్ బ్రిడ్జి స్కూల్ అని గర్వంగా తెలియజేశారు. విజయం సాధించడంలో అహర్నిశలు శ్రమించిన పాఠశాల యాజమాన్యానికి ఉపాధ్యాయులకు విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీన్ రాజేశ్వరి ,కృష్ణారావు, కాత్యాయని, శ్రీనివాసరావు, రాణి ,సుభాని ,తస్మిన్, వాసు బాబు, అనుపమ, షకీలా, లక్ష్మి ,ప్రసన్నకుమారి, శిరీష ,శ్వేత, రమ్య, చంద్రిక, శిరీష ఆదిలక్ష్మి, నగీన ,జానీ బేగం, శ్యామల పలువురు అధ్యాపకులు, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.









# పట్టణంలోని వార్డులో ఎమ్మెల్యే ఇంటూరి పర్యటన







(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఏప్రిల్ 18)

కందుకూరు పట్టణ అభివృద్ధే ధ్యేయంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు నిరంతరం శ్రమిస్తున్నారు. ఉదయాన్నే వార్డులలో తిరుగుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుంటున్న తీరు, అధికారులకు ఆదేశాలిస్తున్న విధానం పట్ల ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. గత పాలకుల వైఖరికి భిన్నంగా ఎమ్మెల్యే నాగేశ్వరరావు మొదటిసారిగా ప్రజల చెంతకే వెళ్లి, వార్డుల్లో క్షేత్రస్థాయి పర్యటన ద్వారా సమస్య మూలాలను గుర్తిస్తున్నారు. దీని ద్వారా సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలన్నదే ఆయన ఆలోచనగా కార్యక్రమం ముందుకు సాగుతోంది. 3వ రోజు పర్యటనలో భాగంగా పట్టణంలోని 7వ వార్డు పోలీసు పెట్రోల్ బంక్ దగ్గర నుంచి సంతోష్ నగర్ మీదుగా విక్కిరాలపేట రోడ్డు వరకు కార్యక్రమం సాగింది. అనంతరం 6వ వార్డు బీసీ హాస్టల్ రోడ్డు నుంచి మహమ్మదీయ మసీదు, మక్కా మసీదు ప్రాంతాల్లో ఎమ్మెల్యే పర్యటించారు. సుమారు 3 గంటలపాటు మున్సిపల్ కమిషనర్ అనూష, పార్టీ నేతలతో కలిసి వీధుల్లో తిరుగుతూ డ్రైనేజీ కాలువలు, రోడ్లను పరిశీలించారు. జగన్ ప్రభుత్వంలో కందుకూరు పట్టణంలో ఇసుమంతైనా అభివృద్ధి జరగలేదని ఎమ్మెల్యే నాగేశ్వరరావు విమర్శించారు. ఆ పార్టీ నేతలు దోచుకోవడానికే ప్రాధాన్యత ఇచ్చారని, ప్రజలకు మేలు చేయాలన్న ఆలోచన వారికి రాలేదన్నారు. అందుకే పట్టణ ప్రజలు తనకు పూర్తిస్థాయిలో అండగా నిలబడ్డారని ఎమ్మెల్యే గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వంలో మున్సిపాలిటీ పరిధిలో ఎంత అభివృద్ధి చేస్తున్నామో ప్రజలు గమనిస్తున్నారని ఎమ్మెల్యే చెప్పారు. ఈ 20 నెలల్లో 40 కోట్లకు పైగా పనులు చేయించానన్నారు. డివైడర్లు, సెంట్రల్ లైటింగ్, కొత్తగా సిసి రోడ్లు మరియు డ్రైనేజీ కాలువల నిర్మాణం, శివారు ప్రాంతాలకు తాగునీరు, పాత విద్యుత్ స్తంభాలు, వైర్లు మార్చడం, పేరుకుపోయిన చెత్తను తరలించడం లాంటి కార్యక్రమాలు చేపట్టామన్నారు. 6,7 వార్డుల్లో సుమారు 20 సంవత్సరాల క్రితం ఇటుకలతో నిర్మించిన కాలువలు చాలావరకు శిథిలావస్థకు చేరగా వాటి స్థానంలో కాంక్రీట్ కాలువలను నిర్మించేందుకు అంచనాలు తయారు చేయాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. ఏడాదిలోగా నిర్మాణాలు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే నాగేశ్వరరావు స్థానికులకు హామీ ఇచ్చారు. ఇంకా స్థానికులను పలకరిస్తూ తాగునీటి సరఫరా, సంక్షేమ పథకాలు, మున్సిపల్ సిబ్బంది పనితీరు గురించి ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. మొత్తంగా ప్రజలు ఇబ్బంది పడకుండా సేవలు అందించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి షేక్ సలాం, వార్డు అధ్యక్షులు నాయబ్ రసూల్, నెల్లూరు పార్లమెంట్ ఉపాధ్యక్షులు ఉన్నం వీరాస్వామి, కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ రూబీ, రాష్ట్ర ముస్లిం మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షుడు షేక్ మున్నా, పట్టణ ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షుడు అహ్మద్ బాషా, నసీర్, నియోజకవర్గం తెలుగు రైతు అధ్యక్షుడు అల్లం వెంకటేశ్వర్లు, పార్టీ నాయకులు ఫిరోజ్, చెరుకూరి కోటేశ్వరరావు, కల్లూరి వేణు, నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి చదలవాడ కొండయ్య, ఉప్పుటూరి శ్రీను, కొచ్చర్ల శ్రీను, మర్రిపూడి శ్రీను, నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు కల్లూరి శైలజ, నియోజకవర్గ ప్రొఫెషనల్ వింగ్ అధ్యక్షురాలు పువ్వాడి మౌనిక, అశ్విని సుధారాణి, పార్వతి, తదితరులు పాల్గొన్నారు.

## సీతమ్మ అమ్మవారికి వడిబియ్యం



(షణ్ముఖ వెలుగు, బద్వేల్, ఏప్రిల్ 18)

బద్వేల్ పట్టణంలోని అమ్మవారి శాల వీధిలో వెలిసిన శ్రీ కోదండరామస్వామి ఆలయంలో శని వారం ఆలయ కమిటీ అధ్యక్షులు పేర్ల జనార్దన్ రావు, సెక్రెటరీ బచ్చు నాగేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ తులసి సుబ్రహ్మణ్యం, జాయింట్ సెక్రటరీ వల్లం కొండు సత్యనారాయణ, పలువురు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారికి వివిధ రకాల ప్రత్యేక పూజలు వైభవంగా నిర్వహించడం జరిగింది. అలాగే ఆలయ ప్రాంగణంలో విష్ణు సహస్రనామ పారాయణం మహిళలచే నిర్వహించారు అనంతరం సీతమ్మవారికి 22వ రోజు మహిళలు అందరు కలిసి ఒడిబియ్యం కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. పట్టణంలో సీతమ్మ తల్లికి ఒడిబియ్యం కార్యక్రమం నిర్వహించాలనుకున్నవారు ఆలయ కమిటీ సభ్యులను సంప్రదించాలని వారు తెలిపారు. ఆలయానికి 500 రూపాయలు చెల్లిస్తే ఒడిబియ్యం ఒకరోజు సీతమ్మవారికి నిర్వహిస్తామన్నారు. వివరాలకు 9347342019, 9492413185, 9440592674 నెంబర్లను సంప్రదించాలని ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వల్లంకొండు శారద, పేర్ల కళ్యాణి, బచ్చు నాగలక్ష్మి, సూరే రేష్మ దేవి, బండారు రత్నాలు, యాదాల్ల విజయనిర్మల, వల్లం కొండు శ్యామల, కోట శైలజ, సోమిశెట్టి లక్ష్మీదేవి, ఓలేటి ప్రసన్న, పలువురు మహిళలు, కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు

## తప్పిపోయిన చిన్నారి సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగింత



(షణ్ముఖ వెలుగు, బద్వేల్, ఏప్రిల్ 18)

నెల్లూరు జిల్లా మర్రిపాడు మండలం నాయుడు పల్లెకు చెందిన వినోద్, ప్రియాంక దంపతుల కుమారుడు ఐదు సంవత్సరాల మన్విత్ శనివారం బద్వేల్‌లో తప్పిపోయిన ఘటన చోటుచేసుకుంది. నాయుడు పల్లె నుంచి బ్రహ్మంగారి మఠానికి వెళ్తున్న సమయంలో చిన్నారి బద్వేల్ ఆర్టీసీ బస్టాండ్ వద్ద తప్పిపోయి, అక్కడి నుంచి సమీపంలోని ఆంజనేయ స్వామి గుడి వద్దకు చేరుకున్నాడు. చిన్నారిని గమనించిన స్థానికులు వెంటనే స్పందించి, బద్వేల్ అర్బన్ పోలీసులకు సమాచారం ఇచ్చి వారి వద్దకు చేర్చారు. సమాచారం అందుకున్న తల్లిదండ్రులు వెంటనే బద్వేల్‌కు చేరుకుని, అర్బన్ ఎస్ఐ కొండారెడ్డి ఆధ్వర్యంలో చిన్నారిని సురక్షితంగా అప్పగించారు. ఈ సందర్భంగా పోలీసుల వేగవంతమైన చర్యలను స్థానికులు అభినందించారు.

## సురక్షిత తాగునీటి సరఫరాయే లక్ష్యంగా పనిచేయాలి

### జిల్లా కలెక్టర్ పి రాజాబాబు



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, ఏప్రిల్ 18)

సురక్షిత తాగునీటి సరఫరాయే లక్ష్యంగా క్షేత్రస్థాయిలో ప్రభుత్వ యంత్రాంగం పనిచేయాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు స్పష్టం చేశారు. ఈ దిశగా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. శనివారం ఆయన అధ్యక్షతన ప్రకాశం భవనంలో జిల్లా వాటర్ మరియు శానిటేషన్ మిషన్ కమిటీ సమావేశం జరిగింది. సురక్షిత తాగునీటిని ప్రజలకు సరఫరా చేయడములో క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలపై ఆయన ఆరా తీశారు. చిన్నపాటి మంచినీటి ట్యాప్, వాల్వ్ మరమ్మతులను సకాలంలో చేపట్టకపోవడం వలన కూడా మంచినీరు వృథా, కొన్నిసార్లు కలుషితం అవుతోందని అధికారులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. మంచినీటి పథకాల నిర్వహణకు సంబంధించిన కరెంటు బిల్లులు కూడా భారీగా పెండింగ్లో ఉన్నాయని వారు తెలిపారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ శాఖాపరంగా ఉన్నత స్థాయిలో తీసుకోవలసిన చర్యలపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్దామన్నారు. జిల్లాస్థాయిలో పరిష్కరించగలిగే సమస్యలను అధిగమించేందుకు ఒక కార్యాచరణ ప్రణాళికను, నిర్దిష్ట మార్గదర్శకాలను రూపొందించడంపై దృష్టి సారించాలని ఆయన చెప్పారు. క్షేత్రస్థాయిలో నీటి సరఫరాలో ఇబ్బందులు, మరమ్మతులకు సంబంధించిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చేందుకు ప్రత్యేకంగా ఒక టోల్ ఫ్రీ నెంబర్ కేటాయింపునకు చర్యలు తీసుకోవాలన్నారు. ఇలాంటి సమస్యలను తక్షణమే పరిష్కరించేలా మండల స్థాయిలో ప్రైవేటు ఏజెన్సీలను కూడా గుర్తించాలన్నారు. అదేవిధంగా, ప్రభుత్వం సరఫరా చేసిన నీటినే తాగుతున్నారా?, అదనంగా ఫిల్టర్ చేసుకుంటున్నారా?, ప్రైవేటుగా కొనుగోలు చేసి తాగుతున్నారా?.. వంటి వివరాలను మూడు రోజుల్లోగా ప్రజల నుంచి సేకరించాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ నాగేశ్వరరావు, డిపిఓ వెంకటేశ్వరరావు, జడ్పీ సీఈవో చిరంజీవి, డిఎంహెచ్వో వెంకటేశ్వర్లు, ఇరిగేషన్ ఎస్ఈ వరలక్ష్మి, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, డీఈవో రేణుక, ఏపీ సిపిడిసిఎల్ ఎస్ఈ వెంకటేశ్వర్లు, డీఎఫ్ఓ వినోద్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.




## వివోఏలకు రూ.15 వేల మొబైల్ ఫోన్లను పంపిణీ చేసిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవి

### మొబైల్స్‌తో గ్రామస్థాయిలో సేవలు మరింత బలోపేతం

### మహిళా సాధికారత పై సీఎం చంద్రబాబు ప్రత్యేక దృష్టి





(షణ్ముఖ వెలుగు, వినుకొండ, ఏప్రిల్ 18)

వినుకొండ నియోజకవర్గం లోని వివోఏలు (యానిమేటర్లు, గ్రామ సంఘ సహాయకులు)కు స్థానిక చీఫ్ విప్ కార్యాలయంలో శనివారం ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు చేతుల మీదుగా ఉచిత మొబైల్ ఫోన్లను అందజేశారు. ఈ సందర్భంగా జీవి మాట్లాడుతూ డ్వాక్రా సంఘాలకు వివో ఏలు గ్రామస్థాయిలో డిజిటల్ సేవలను మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం వారికి రూ. 15 వేలు విలువచేసే మొబైల్ ఫోన్లను ఉచితంగా అందజేస్తుందన్నారు. మహిళల అభ్యున్నతి కోసం వివోఏలు, వెలుగు అధికారులు సిబ్బంది మెరుగైన సేవలు అందించడం అభినందనీయమన్నారు. 2016లో సీఎం చంద్రబాబు నాయుడు వివో ఏలకు ఉచిత సెల్ ఫోన్లు అందజేశారని, తిరిగి ఇప్పుడు ఆయన సీఎంగా ఉన్నప్పుడు మొబైల్ ఫోన్లు అందించడం జరుగుతుందన్నారు. ఈ మొబైల్స్ ద్వారా డిజిటల్ కమ్యూనికేషన్ మరింత బలోపేతం చేసి గ్రామస్థాయిలో డ్వాక్రా సంఘాలకు మెరుగైన సేవలు అందించడానికి దోహదపడుతుందన్నారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ పరిధిలో పనిచేస్తున్న గ్రామ సంఘ సహాయకులకు ప్రభుత్వం అండగా నిలుస్తుంది అన్నారు. మహిళా సాధికారత పై సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఎన్డీఏ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. ప్రతి ఇంటి నుంచి ఒక మహిళ పారిశ్రామికవేత్త ఎదగాలి అనేది సీఎం చంద్రబాబు నాయుడు ఆశయమని వెల్లడించారు. ప్రభుత్వం అందించే సేవలను ప్రజలకు మరింత వేగంగా, డిజిటల్ పద్ధతిలో చేరవేయడానికి ఈ ఫోన్లు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన వివరించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, వెలుగు అధికారులు, సిబ్బంది, యానిమేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

## 21న విద్యుత్ వినియోగదారుల అవగాహన సదస్సు ఈఈ శ్రీనివాసులు

(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఏప్రిల్ 18)

ఈ నెల 21వ తేదీన మంగళవారం విద్యుత్ అదాలత్, వినియోగదారుల అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు దర్శి విద్యుత్ ఈఈ పాలగిరి శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. సిజిఆర్ఎఫ్, ఏపీ సీపీడీసీఎల్ విజయవాడ వారి ఆధ్వర్యంలో పొదిలి పట్టణంలోని దర్శి రోడ్డులో శ్రీ మంజునాథ ఫంక్షన్ హాల్ నందు జరుగు. ఈ కార్యక్రమానికి కన్స్యూమర్స్ గ్రీవెన్స్ ఫోరమ్స్ చైర్మన్ జస్టిస్ ఎన్ విక్టర్ ఇమ్మానియేల్, ఫోరం సభ్యులు, ఒంగోలు ఆపరేషన్స్ ఎస్.ఇ. కె. వెంకటేశ్వర్లు, ఇతర అధికారులు హాజరవుతారన్నారు. దర్శి డివిజన్లోని పొదిలి, దర్శి, దొనకొండ, కొనకనమిట్ల, మర్రిపూడి, తాళ్లూరు, ముండ్లమూరు, కురిచేడు మండలాల పరిధిలోని విద్యుత్ వినియోగదారులు తమ ఫిర్యాదులను రాతపూర్వకంగా తెలియజేయాలన్నారు. ఈ సందర్భంగా సర్వీస్ కనెక్షన్ నెంబర్, పూర్తి అడ్రసు, సెల్ నెంబర్ తో అర్జీలు సమర్పించి తమ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. విద్యుత్ అంతరాయంలో హెచ్చుతగ్గులు మీటర్ సమస్యలు బిల్లుల సమస్యలు విద్యుత్ సరఫరా కి సంబంధించిన ఇతర అన్ని సమస్యలు ఈ సమావేశంలో నమోదు చేసుకొని పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కావున వినియోగదారులు అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.

## కొరిశపాడులో పోషణ్ పక్వాడ కార్యక్రమం



(షణ్ముఖ వెలుగు, కొరిశపాడు, ఏప్రిల్ 18)

గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం నందు శనివారం పోషణ్ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ ఎలిజిబెత్ రాణి పాల్గొని పోషణ్ పక్వాడ కార్యక్రమం యొక్క ఉద్దేశాన్ని గురించి బాలింతలు, గర్భిణీ స్త్రీలకు వివరించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారం ద్వారా చిన్నారులు ఆరోగ్యంగా ఉంటారని ఆమె చెప్పారు. సెక్టార్ పరిధిలోని అన్ని కేంద్రాలలో పోషణ్ పక్వాడ కార్యక్రమాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు జంక్ ఫుడ్, బిస్కెట్లు, చాక్లెట్లు, ఐస్ క్రీమ్ వంటివి ఇవ్వకూడదని సిడిపిఓ ఎలిజిబెత్ రాణి సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఇందిరా, అంగన్వాడి కార్యకర్తలు, సిబ్బంది, గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.

## వైభవంగా ప్రారంభమైన వైశాఖ మాసం పూజలు

(షణ్ముఖ వెలుగు, గోపవరం, ఏప్రిల్ 18)



కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గం గోపవరం మండలం వల్లేరవారి పల్లె గ్రామంలోని స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో వైశాఖ మాసం సందర్భంగా పూజా కార్యక్రమాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా స్వామి, అమ్మవారికి అభిషేకం, రాహుకాలం



హోమం నిర్వహించారు. అనంతరం సంపంగి పూలతో ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయంలో మూల విరాట్ అలంకరణ ఎంతో ఆకట్టుకుందని భక్తులు తెలిపారు. స్వామివారిని దర్శించడం ద్వారా మనసుకు ప్రశాంతత కలుగుతోందని వారు పేర్కొన్నారు. దీక్ష స్వీకరించాలనుకునే భక్తులు ఆలయ అర్చకులను సంప్రదించవచ్చని తెలిపారు. త్వరలో మహా పాదయాత్ర కూడా నిర్వహించనున్నట్లు అర్చకులు వెల్లడించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించగా, గ్రామ ప్రజలు, ప్రముఖులు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు.

# మల్లవరం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థాన అభివృద్ధికి తనవంతు కృషి

## సంతనూతలపాడు ఎమ్మెల్యే బి ఎన్ విజయ్ కుమార్








**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 18)**

మల్లవరం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థాన అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని సంతనూతలపాడు ఎమ్మెల్యే బి ఎన్ విజయ్ కుమార్ తెలియజేశారు. ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ ఏప్రిల్ 26వ తేదీ నుంచి మే 6వ తేదీ వరకు మద్దిపాడు మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన, మల్లవరం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరగనున్నాయి. ఈ బ్రహ్మోత్సవాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికలను సంతనూతలపాడు ఎమ్మెల్యే బిఎన్ విజయ్ కుమార్ చేతుల మీదగా ముఖ్య నాయకులతో కలిసి ఆవిష్కరించడం జరిగింది. దేవస్థాన చైర్మన్ మార్నేని వీర రాఘవేంద్రరావు ఆధ్వర్యంలో కార్యనిర్వహణాధికారి లీలా కృష్ణ నిర్వహణలో బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరగనున్నాయి. మే 3వ తేదీ ఆదివారం స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా నిర్వహించడం జరుగుతుందని, ఈ కళ్యాణ మహోత్సవంలో స్వామివారికి సంతనూతలపాడు ఎమ్మెల్యే బి.ఎన్. విజయ్ కుమార్ చేతుల మీదగా పట్టు వస్త్రాలు సమర్పించడం జరుగుతుందని ఆలయ చైర్మన్ మార్నేని వీర రాఘవేంద్రరావు తెలిపారు. భక్తులు వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలన్నారు. బ్రహ్మోత్సవాలను ఎటువంటి ఇబ్బందులు లేకుండా సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే బి.ఎన్. విజయ్ కుమార్ సహకారంతో ఆలయ అభివృద్ధికి "కోటి రూపాయల నిధులు" మంజూరు చేయడం జరిగిందని, ఆలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధిపరిచేందుకు కృషి చేస్తామని తెలిపారు. దేవస్థాన పునర్నిర్మాణానికి కందుకూరి వెంకట శేషయ్య, ధర్మపత్ని సుబ్బరావమ్మ 5 లక్షలు విరాళాన్ని ఎమ్మెల్యే బిఎన్ విజయ్ కుమార్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు గుండ్లాపల్లి శ్రీనివాసరావు, సింగరాజు అరుణ, మర్రిపూడి పద్మావతి, డొక్కా రమాదేవి, ఏల్చూరి శేషయ్య, ఇంటూరి అనంతలక్ష్మి, మార్నేని కృష్ణారావు, గాలి వెంకట రాంబాబు, ప్రధాన అర్చకులు నారాయణం వెంకటాచార్యులు, మద్దిపాడు మండల టిడిపి అధ్యక్షులు ఉప్పుగుండూరు నాగేశ్వరరావు, సంతనూతనపాడు నియోజకవర్గ టిడిపి సీనియర్ నాయకులు పోతినేని శ్రీనివాసరావు (పిఎస్ఆర్), పొగాకు సమాఖ్య చైర్మన్ మండవ జయంత్ బాబు, మల్లవరం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గట్టినేని మల్లికార్జున్, కొలచలకోట గ్రామ నాయకులు మోపర్తి లాలు, తదితరులు పాల్గొన్నారు.

## సీతారాంబాబు ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే బి ఎన్ విజయ్ కుమార్





**(షణ్ముఖ వెలుగు, మద్దిపాడు, ఏప్రిల్ 18)**

మద్దిపాడు మండలం గాజులపాలెం గ్రామంలో బేతనపూడి రాము తండ్రి బేతనపూడి సీతారాం బాబు ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో సంతనూతలపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే బిఎన్ విజయ్ కుమార్ పాల్గొని నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, రాష్ట్ర టీడీపీ సెక్రటరీ ఆడక స్వాములు, మండల పార్టీ అధ్యక్షులు ఉప్పుగుండూరి నాగేశ్వరరావు, టిడిపి సీనియర్ నాయకులు పోతినేని శ్రీనివాసరావు (పియస్ఆర్), గట్టినేని అయన్న, మండల నాయకులు, గ్రామ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## బద్వేల్‌లో 20న మెగా రక్తదాన శిబిరం



**(షణ్ముఖ వెలుగు, బద్వేల్, ఏప్రిల్ 18)**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 74వ జన్మదినాన్ని పురస్కరించుకుని బద్వేల్ పట్టణంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించనున్నారు. ఉమ్మడి కడప జిల్లా డిసిసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుగనుంది. రిమ్స్ ప్రభుత్వ ఆసుపత్రి, కడప సహకారంతో నిర్వహించే ఈ శిబిరం ఈ నెల 20వ తేదీ ఉదయం 8 గంటల నుండి ఎన్జీఓ కాలనీలోని డిసిసీ బ్యాంక్ చైర్మన్ కార్యాలయంలో ప్రారంభమవుతుందన్నారు. తలస్సేమియా బాధితులు, ప్రమాదాల్లో గాయపడిన వారు, గర్భిణీ స్త్రీలకు రక్తం అత్యవసరంగా అవసరమవుతున్న నేపథ్యంలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రజలు మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి ప్రాణాలను రక్షించే ఈ సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాగిరెడ్డి జనార్ధనరెడ్డి కోరారు.

## నారా లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణరెడ్డి



**(షణ్ముఖ వెలుగు, బద్వేల్, ఏప్రిల్ 18)**

తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా నియమితులైన నారా లోకేష్ ను ఉమ్మడి కడప జిల్లా డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరి సూర్యనారాయణరెడ్డి శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ భేటీ శనివారం ఉండవల్లిలోని లోకేష్ స్వగృహంలో జరిగింది. ఈ సందర్భంగా సూర్యనారాయణరెడ్డి లోకేష్ కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణ, అంకితభావం, నిరంతర శ్రమతో ముందుకు సాగే లోకేష్ నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ మరింత బలోపేతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సమావేశం రాజకీయ వర్గాల్లో ప్రాధాన్యత సంతరించుకుంది.

# స్వర్గీయ గాజులపల్లె భాస్కర్‌రెడ్డి సేవలు మరువలేనివి



### ప్రముఖ వేత్త వ్యాపారి బిజివేముల రమణారెడ్డి

### భాస్కర్‌రెడ్డి జ్ఞాపకార్థం 500 మందికి మజ్జిగ వితరణ, అనాధ వృద్ధులకు అన్నదానం

**(షణ్ముఖ వెలుగు, బద్వేల్, ఏప్రిల్ 18)**

స్వర్గీయ గాజులపల్లె భాస్కర్‌రెడ్డి సేవలు నేటికి మరువలేనివని ప్రముఖ వ్యాపారవేత్త బిజీ వేముల రమణారెడ్డి, లక్ష్మీరెడ్డి, మాజీ ఆర్యవైశ్య వర్తక సంఘశీ అధ్యక్షులు కెవి సుబ్బారావు, పంగా చెన్న కృష్ణారెడ్డితో పాటు పలువురు నాయకులు అన్నారు. గాజులపల్లె భాస్కర్‌రెడ్డి నాలుగో వర్ధంతి పురస్కరించుకొని బద్వేల్ పట్టణంలోని ఆనంద నిలయం నిరాశ్రయుల వసతి గృహంలోని అనాధ వృద్ధులకు రుచికరమైన భోజనం, సీట్లు, పండ్లు వితరణ కార్యక్రమాన్ని వారి కుమారుడు గాజులపల్లె సుధాకర్ రెడ్డి, గాజులపల్లె కేశవరెడ్డి మధు కుటుంబ సభ్యుల చేతుల మీదుగా పలువురికి వితరణ చేశారు. అలాగే మండుతున్న వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని మైదుకూరు రోడ్డు మంచినీటి చలివేంద్రం వద్ద సుమారు 500 మందికి పైగా ప్రజలకు చల్లని మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన బిజివెముల రమణారెడ్డి మాజీ ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కేవీ సుబ్బారావు, లక్ష్మిరెడ్డి తో పాటు పలువురు నాయకులు, ప్రముఖులు మాట్లాడుతూ బద్వేల్ ప్రాంతంలో అనేక సంవత్సరాలుగా నిరుపేద ప్రజలకు చేయూతనిస్తూ బద్వేల్ ప్రాంత ప్రజల ఆదరభిమానాలు పొందిన గాజులపల్లె భాస్కర్‌రెడ్డి మృతి చెంది నాలుగు సంవత్సరాలు అయిన వారి జ్ఞాపకాలు నేటికీ మెదులుతూనే ఉన్నాయన్నారు. దానధర్మాలకు ప్రతీకగా నిలిచిన భాస్కర్‌రెడ్డి సేవలు మరువలేని అన్నారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని పలువురు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జొన్నలగడ్డ సుధాకర్, పెసల సుధాకర్, కొలిశెట్టి సుబ్రహ్మణ్యంతో పాటు పలువురు నాయకులు, ప్రజలు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.




# అవిద్యుత్ కలెక్షన్లు, బకాయిల పై సమీక్ష

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 18)**

ఒంగోలులోని విద్యుత్ భవన్లో శనివారం ఏ.పీ.సీ.పీ.డీ.సీ.ఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ పి పుల్లారెడ్డి ఉమ్మడి ప్రకాశం జిల్లా విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్రాల ముఖ్య పథకాలైన ఆర్డీఎస్ఎస్, నూతన సబ్‌స్టేషన్ వర్క్స్ త్వరగా చెయ్యాలని, పిఎం సూర్యఘర్, పీఎం కిసాన్ పురోగతి మీద, వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు, పరివర్తకాల పనితీరు, స్మార్ట్ మీటర్ల గురించి, విద్యుత్ శాఖ మీద ప్రజల అభిప్రాయం, రానున్న వేసవిలో నిరంతరాయ, నాణ్యమైన విద్యుత్ అందించడం కోసం తీసుకోవలసిన చర్యలు వాటి ప్రణాళికలు, విద్యుత్ కలెక్షన్లు, బకాయిలు మీద సమీక్ష నిర్వహించారు. అంతరాయం లేని నాణ్యమైన విద్యుత్ అందరికీ అందించాలన్నారు. దాని కోసం ఫీడర్ పెట్రోలింగ్ చేసి లోపాలను సరి చేయాలని, తద్వారా ప్రజలకు విద్యుత్ శాఖ పట్ల శాటిస్ఫాక్షన్ లెవెల్స్ పెరుగుతాయని తెలిపారు. ఆర్డీఎస్ఎస్ పనులు వేగవంతం చేయాలన్నారు. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఇచ్చే విషయంలో అధికారులు ఎవరూ నిర్లక్ష్యం వహించకుండా త్వరగా పనులు పూర్తి చేయాలన్నారు. అలాగే జిల్లాలో సోలార్ రూఫ్ టాప్ కనెక్షన్లు అధికంగా ఏర్పాటు చేయడం కోసం ప్రతి ఒక్క విద్యుత్ అధికారి కృషిచేయాలని ఆదేశించారు. విద్యుత్ బకాయిల వసూలు కోసం ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపీసీపీడీసీఎల్ డైరెక్టర్లు మురళీకృష్ణ యాదవ్, ఎస్ఈ వెంకటేశ్వర్లు, ఈఈలు, డిఈఈలు, ఏఈలు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.






On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# ఇక పై రాత్రివేళ తనిఖీలకు వస్తా

## రోగులకు ఎక్కడా ఇబ్బంది రానివ్వద్దు
## అన్ని మందులు అందుబాటులో ఉంచుకోండి
## కందుకూరు ఏరియా ప్రభుత్వ వైద్యశాల సిబ్బందికి సూచించిన కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు







(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఏప్రిల్ 18)

కందుకూరు ఏరియా ప్రభుత్వ వైద్యశాలకు, చుట్టుపక్కల 10 మండలాల నుంచి రోగులు వస్తున్నారు. వారందరి పట్ల సహనం, ప్రేమ, బాధ్యతతో సేవలు అందించండి. అన్ని మందులు అందుబాటులో ఉంచుకోండి. రోగులకు ఎక్కడా ఇబ్బంది రానివ్వద్దు. వారంతా పేదలేనన్న సంగతి దృష్టిలో పెట్టుకొని పనిచేయాలని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు డాక్టర్లు, సిబ్బందికి సూచించారు. వైద్యశాలలో శనివారం జరిగిన అభివృద్ధి కమిటీ సమావేశానికి ఎమ్మెల్యే నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సిబ్బంది నియామకం, మందులు, ఫర్నిచర్ కొనుగోలు, నూతన భవనాల నిర్మాణం, వైద్య సేవల గురించి సుదీర్ఘంగా చర్చించారు. రాత్రివేళల్లో డాక్టర్లు, కొంతమంది సిబ్బంది అందుబాటులో ఉండటం లేదని, దీనిపై రోగుల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయని ఎమ్మెల్యే ప్రస్తావించారు. ఇకనుంచి రాత్రివేళ తనిఖీలకు వస్తానని హెచ్చరించారు. మందులు బయట నుంచి తెచ్చుకోవాలంటూ చీటీలు రాసిచ్చే విధానానికి ముగింపు పలకాలని సూచించారు. అలాగే రోగులు వేచి ఉండేందుకు మరిన్ని బల్లలు ఏర్పాటు చేయాలన్నారు. మొత్తంగా పేదలకు కార్పొరేట్ తరహా వైద్యం అందించాలని ఎమ్మెల్యే కోరారు. అనంతరం ఇన్ పేషంట్ వార్డులకు వెళ్లి, వారికి అందుతున్న వైద్య సేవలు, ఆహారం, ఇతర సౌకర్యాల గురించి రోగులతో మాట్లాడారు. నూతన భవనాల నిర్మాణాన్ని పరిశీలించారు. గుండె నొప్పి, పాముకాటు వంటి సందర్భాల్లో అవసరమయ్యే ఖరీదైన ఇంజక్షన్లు ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నాయని, ప్రజలు వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే నాగేశ్వరరావు సూచించారు. కందుకూరులోని 24వ వార్డు పార్టీ అధ్యక్షుడు మధిర మధు తన తండ్రి వీరబ్రహ్మాచారి జ్ఞాపకార్థం రూ. 29 వేల విలువైన రెండు వాటర్ కూలర్లు, నెబ్యులైజర్లు, డ్రెస్సింగ్ బిన్స్‌ను ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆసుపత్రికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మధును అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ ఇంద్రాణి, అభివృద్ధి కమిటీ సభ్యులు గడ్డం మాలకొండయ్య, మువ్వల భూషయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను కలిసిన బద్వేల్ టిడిపి నేతలు





(షణ్ముఖ వెలుగు, బద్వేల్, ఏప్రిల్ 18)

తెలుగుదేశం పార్టీ బలోపేతమే లక్ష్యంగా విజయవాడలో నిర్వహిస్తున్న క్లస్టర్ ట్రైనింగ్ క్లాసులకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును బద్వేల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్, తెలుగుదేశం పార్టీ జిల్లా వాణిజ్య విభాగం జనరల్ సెక్రటరీ కనమర్లపూటీ శ్రీరామచంద్ర వరప్రసాద్, సీనియర్ నాయకులు సింగంపల్లి శివయ్య స్వామి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బద్వేల్ నియోజకవర్గంలోని తాజా రాజకీయ పరిస్థితులు, నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. కార్యకర్తల్లో ఉత్సాహం నింపుతూ, రాబోయే రోజుల్లో పార్టీని మరింత క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లాలని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా దిశానిర్దేశం చేసినట్లు వారి తెలిపారు. అనంతరం స్థానిక బద్వేల్ పట్టణంలో అభివృద్ధి గురించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోయారు.

# ఎస్ఐ రాజేష్ కౌన్సిలింగ్‌తో ఒక్కటైన కుటుంబం



(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఏప్రిల్ 18)

కలహాలతో విడిపోయి రోడ్డున పడ్డ ఒక కుటుంబాన్ని పొదిలి ఎస్ఐ సూరెడ్డి రాజేష్ కౌన్సిలింగ్ ఇచ్చి ఆ జంటను ఒక్కటి చేసి ఇంటికి పంపిన వైనం పట్టణంలో ఆయన పనితీరు పై ప్రశంసలు గుప్పిస్తున్నారు. రోడ్డున పడ్డ కుటుంబాన్ని ఒక్కటి చేసేందుకు ఎస్ఐ వారిద్దరికి నచ్చజెప్పి భార్యభర్తల బాధ్యతలు, వారికి పుట్టిన పిల్లల భవిష్యత్ ఇతరత్రా వ్యవహారాలన్ని చెప్పి వారిని ఒక్కటి చేశారు. బాధ్యతాయుతమైన పోలీస్ అధికారిగా శాంతిభద్రతలను కాపాడటమే కాకుండా, ఒక కుటుంబంలో ఏర్పడిన అంతరాలను చెరిపి ఒక్కటి చేసిన ఎస్ఐ రాజేష్ పై సర్వత్రా ప్రశంసల జల్లు కురుస్తోంది. వివరాల్లోకి వెళితే పట్టణంలోని నిర్మల కాన్వెంట్ సమీపంలో నివాసం ఉంటున్న ఒక జంట మధ్య నెలకొన్న ఇంటి తగాదాలు తీవ్రస్థాయికి చేరాయి. తన మామ ప్రోద్బలంతో భర్త తనను ఇంట్లోకి రానివ్వడం లేదని ఆరోపిస్తూ స్వరూపారాణి తన ఇద్దరు చిన్న పిల్లలతో కలిసి భర్త ఇంటి ముందు ఆందోళనకు దిగింది. ఈ దృశ్యం స్థానికంగా కలకలం రేపింది. సదరు మహిళ ఆవేదన, రోడ్డు పై ధర్నాకు సంబంధించిన సమాచారం సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ఈ వ్యవహారం పోలీస్ స్టేషన్ వరకు చేరింది. తక్షణమే స్పందించిన ఎస్ఐ రాజేష్ సమస్య తీవ్రతను గమనించి తక్షణమే బాధితురాలిని, ఆమె భర్త, మామను స్టేషన్‌కు పిలిపించారు. ఇరువురి వాదనలు విన్న ఎస్ఐ వారికి విడివిడిగా, ఆ తర్వాత కలిపి కౌన్సిలింగ్ నిర్వహించారు. వివాహ బంధం పవిత్రతను, తల్లిదండ్రుల మధ్య గొడవల వల్ల పిల్లల భవిష్యత్తు పై పడే ప్రభావం గురించి వారికి వివరించారు. ఎస్ఐ రాజేష్ కల్పించుకున్న విధానం, ఆయన చూపిన చొరవతో భార్యాభర్తలు తాము చేసిన తప్పులను తెలుసుకున్నారు. తమకు పుట్టిన బిడ్డల భవిష్యత్ కూడా వారి చేతుల్లో ఉందన్న సత్యాన్ని గ్రహించారు. ఇక నుంచి ఒకరిపై ఒకరు గౌరవంతో ఉంటామని దంపతులు ఇద్దరూ ఎస్ఐ సమక్షంలో ప్రమాణం చేశారు. దీంతో విడిపోయిన కుటుంబం తిరిగి ఒక్కటైంది. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సత్యనారాయణ, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# చీరాలలో స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర విజన్ 2047





(షణ్ముఖ వెలుగు, చీరాల, ఏప్రిల్ 18)

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర విజన్ 2047" కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని నెహ్రూ కూరగాయల మార్కెట్‌లో శనివారం మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య, ఆర్డీఓ చంద్రశేఖర్, మున్సిపల్ కమిషనర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. ఒక్కసారి ఉపయోగించే ప్లాస్టిక్ పదార్థాలు ప్రకృతిలో కరుగకుండా ఉండి మానవులు, వన్యప్రాణులు, సముద్ర జీవాలకు ముప్పుగా మారుతున్నాయని పేర్కొన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని సూచించారు. అనంతరం అధికారులు, ప్రజలతో కలిసి స్వచ్ఛతపై ప్రమాణం చేయించారు. మార్కెట్‌లో ప్లాస్టిక్‌కు బదులుగా బ్యాగులు పంపిణీ చేశారు. "స్వర్ణాంధ్ర విజన్ 2047" లక్ష్య సాధనకు ప్రజలందరూ భాగస్వాములవ్వాలని ఎమ్మెల్యే కోరారు.



# వినుకొండలో ఘనంగా 'జలధార - జలహారతి'
# స్వచ్ఛ్ ఆంధ్రలో పాల్గొని చీపురు పట్టి

## రోడ్డు శుభ్రం చేసిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవి

(షణ్ముఖ వెలుగు, వినుకొండ, ఏప్రిల్ 18)

వినుకొండ పురపాలక సంఘం పరిధిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర" కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ నెల థీమ్ 'జలధార - జలహారతి' అవగాహన సదస్సును వెల్లటూరు రోడ్డులోని నారాయణ పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీ వీ ఆంజనేయులు తొలుత జలవనరులను పూజించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నీటి చుక్క అమూల్యమైనదని, భూగర్భ జలాలను సంరక్షించి రాబోయే తరాలకు అందించడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. విద్యార్థులకు నీటి సంరక్షణ, చెరువుల పరిరక్షణపై అవగాహన కల్పిస్తూ వారితో స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం వినుకొండను ప్లాస్టిక్ రహిత పట్టణంగా మార్చి, స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ప్రథమ ర్యాంకు సాధించేలా ప్రజలు, వ్యాపారస్తులు సహకరించాలని పిలుపునిచ్చారు. అనంతరం నరగాయకుంట లోని హిందూ స్మశాన వాటికను సందర్శించిన ఎమ్మెల్యే, స్వయంగా చీపురు పట్టి శుభ్రం చేసి పారిశుధ్య కార్మికులలో స్ఫూర్తిని నింపారు. స్మశాన వాటికను పచ్చని చెట్లతో సుందరంగా తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కోడూరి శివరాం ప్రసాద్, ఇంజనీరింగ్, శానిటరీ సిబ్బంది, ఏఐఎల్ఎస్జీ జిల్లా కో-ఆర్డినేటర్ శివ పార్వతి, నారాయణ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.







